తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక :46 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం ఆగస్టు 11, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

# భారీ వర్ష సూచన..




## వరద ప్రాంతాల్లో సీఎం ఆకస్మిక తనిఖీలు

## శాశ్వత పరిష్కారానికి అధికారులకు సీఎం ఆదేశాలు

**హైదరాబాద్,ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):**నగరంలో భారీ వర్షాల కారణంగా వరదలతో ముంచెత్తుతున్న ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇటీవల తక్కువ సమయంలో విపరీతమైన వర్షం కురవడం, పలుచోట్ల వరదలు ముంచెత్తుతున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన ముఖ్యమంత్రి అలాంటి ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమీర్‌పేట్ బుద్ధనగర్, మైత్రివనం, బాల్కంపేట తదితర ప్రాంతాల్లో వరద ముంపుతో ప్రభావిత కాలనీలను ముఖ్యమంత్రి ఆదివారం ఆకస్మిక సందర్శించి పరిశీలించారు. బుద్ధనగర్‌లో వరద నీటి డ్రెయిన్ సిస్టమ్‌ను పరిశీలించి అక్కడే అధికారులకు తగిన సూచనలు చేశారు. బాల్కంపేట ముంపు ప్రభావిత ప్రాంతంలో తలెత్తుతున్న సమస్యలను హైడ్రా కమిషనర్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుద్ధనగర్ ప్రాంతంలో కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ కాలువ ఎక్కువ ఎత్తులో ఉండటంతో ఇరుకుగా మారి వరద తీవ్రత పెరుగుతోందని గమనించిన ముఖ్యమంత్రి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆ కాలనీకి పక్కనే గంగూబాయి బస్తీకుంటను సందర్శించి ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. బస్తీకుంటను కొంతమంది పూడ్చేసి పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారని స్థానికులు కొందరు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతంలో ప్రత్యేక మిగతా2లో...

## త్వరలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ప్రధాని



**బెంగళూరు,ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):**ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి బెంగళూరుకు వచ్చాను అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బెంగళూరులో ఆయన మూడు వందేభారత్ రైళు ,, మెట్రో ఎల్లో మార్గాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ విజయంలో బెంగళూరు కూడా భాగస్వామి అని తెలిపారు. ఉగ్రవాదుల స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాలు మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టామని మిగతా2లో...

## చివరి పొలాల వరకు సాగునీరు..



**అమరావతి,ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):** రాయలసీమకు జీవనాడిగా నిలిచే హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులో కృష్ణా జలాలు పరవళ్లు తొక్కుతున్న దృశ్యాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియాలో పంచుకున్నారు. కృష్ణమ్మ ప్రవాహం చూసి తన మనసు పులకరించిపోయిందని తెలిపారు. ఈ సీజన్‌లో ప్రాజెక్టు కింద ఉన్న చివరి పొలాల వరకు నీరు అందించాలన్న తమ కల సాకారమవుతోందని సంతోషం వ్యక్తం మిగతా2లో...

## రాహుల్ గాంధీకి కర్నాటక ఎన్నికల అధికారి నోటీసులు..!




**న్యూఢిల్లీ, 10(తెలుగు-వెలుగు):** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్నాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఓట్ల దొంగతనంపై ఆయన చేసిన ఆరోపణలకు సంబంధించి డాక్యుమెంటరీ ఆధారాలను సమర్పించాలని కోరారు. మహాదేవపుర నియోజకవర్గంలోనే నకిలీ ఎంట్రీలు, ఫేక్ అడ్రస్‌లు, ఒకే చోట రిజిస్ట్రేషన్ ద్వారా 1,00,250 ఓట్లు దొంగిలించారని రాహుల్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈసీఐ డేటా ఆధారంగా 70 సంవత్సరాల ఓటరు శకున్ రాణి రెండుసార్లు ఓటు వేశారన్న రాహుల్ ఆరోపణలపై నోటీసుల్లో పేర్కొంది. సీఈవో కార్యాలయం ప్రాథమిక విచారణలో ఆమె ఒకేసారి మాత్రమే ఓటు వేసిందని పేర్కొంది. శకున్ రాణి లేదంటే.. మరెవరైనా సరే రెండుసార్లు ఓటు వేశారని మీరు నిర్ధారించిన సంబంధిత పత్రాలను అందించాలని.. తద్వారా వివరణాత్మకంగా విచారణ మిగతా2లో...

## బిజెపి తీర్థం తీసుకున్న గువ్వల



**హైదరాబాద్,ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):** రానున్న రోజుల్లో వివిధ పార్టీల నుంచి తమ పార్టీలోకి అనేక మంది నాయకులు పెద్ద ఎత్తున రానున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు ఆదివారం బిజెపిలో చేరారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి గువ్వల తన అనుచరులతో వచ్చారు. పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావుకు గువ్వల మెడలో పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు ప్రసంగిస్తూ అవుటర్ రింగ్ రోడ్డు వద్ద గ్రేటర్‌కు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ స్వాగత ద్వారం నిర్మించాలని అధికారులను ఆదేశించడాన్ని ప్రస్తావిస్తూ బిజెపిలోకి గేట్ వే ఆఫ్ తెలంగాణగా మారుతుం దన్నారు. ఇప్పుడు బాలరాజు చేరినట్లే ఇంకా వివిధ పార్టీల నుంచి అనేక మంది నాయకులు రాబోతున్నారని ఆయన తెలిపారు. మేధావులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, మహిళలు, నిరుద్యోగులు బిజెపిలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తాను పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 16 జిల్లాల్లో 3500 కిలో మీటర్ల వరకూ పర్యటించానని అన్నారు. ఈ సందర్భంగా వేలాది మంది కార్యకర్తలను కలుసుకున్నానని, దారి పొడుగునా ప్రజలు తమ సమస్యల గురించి చెప్పారని ఆయన తెలిపారు. మిగతా2లో...

## వృథాగా పోతున్న నీటిని వినియోగించుకోవడానికి కృషి చేస్తున్నాం: భట్టి



**హైదరాబాద్,ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):** అనేక దశాబ్దాల నుంచి రైతులు నీటికి ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తమకు నీళ్లు రావట్లేదని గతంలో ఈ ప్రాంత ప్రజలు పాలకులను వేడుకున్నారని అన్నారు. ఖమ్మం జిల్లా మధిర వంగవీడులో రూ. 630.30 కోట్ల వ్యయంతో జవహర్ ఎత్తిపోతల పథకానికి మిగతా2లో...


2లో

## ఆదిలాబాద్ ఐటి టవర్ పురోగతిపై కెటిఆర్ హర్షం

## పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక..

## 550 మందిపై బైండోవర్ కేసులు





**అమరావతి,ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):** జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో పులివెందులలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పులివెందుల నియోజకవర్గంలో ఐదు పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటన్నింటినీ సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ఇక ఒంటిమిట్టలో 17 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. అందులో 4 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకంగా ఉన్నాయని పోలీసులు గుర్తించారు. జడ్పీటీసీ ఎన్నికల కోసం పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహిస్తు న్నారు. ఇప్పటివరకు పులివెందులలో మిగతా2లో...

## దేవాదుల ప్రాజెక్టు పూర్తికి కట్టుబడి ఉన్నాం: ఉత్తమ్


2లో


## రూ.998 కోట్లతో కండ్లకోయలో ఐటీ పార్కు



**హైదరాబాద్,ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):** మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కండ్లకోయ వద్ద రాష్ట్రంలోనే ఎత్తయిన భారీ ఐటీ సౌధాన్ని నిర్మించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.998 కోట్లతో ఈ భారీ నిర్మాణం చేపట్టనున్నట్లు అప్పట్లో ప్రకటించారు. 100 కంపెనీలకు వసతి కల్పించి లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలంగాణ గేట్‌వే పేరిట మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కండ్లకోయ అవుటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద రాష్ట్రంలోనే ఎత్తయిన భారీ మిగతా2లో...

## ఏ ఓటర్ పేరును జాబితా నుంచి తొలగించబోం..!

## సుప్రీంకోర్టులో ఈసీ అఫిడవిట్..!



**న్యూఢిల్లీ,ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):**బిహార్‌లో చేపట్టిన ఓటర్ లిస్ట్ ప్రత్యేక సవరణవిషయంలో తీవ్రమైన నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఓటర్ల జాబితా నుంచి ఓటర్లను తొలగించారన్న మిగతా2లో...

## భారీ వర్ష సూచన..

(మొదటి పేజీ తరువాయి)

ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అందుకు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల పలు సందర్భాల్లో వరద నీరు నిలిచిన మైత్రీవనం వద్ద పరిస్థితిని పరిశీలించారు. స్థానికుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమీర్ పేట బుద్ధనగర్‌లో జశ్వంత్ అనే బాలుడితో ముఖ్యమంత్రి వివరాలు ఆరా తీశారు. బాలుడిని వెంట తీసుకుని ఆ ప్రాంతాన్ని కలియతిరిగారు. తాను 7వ తరగతి చదువుతున్నానని, వరద నీరు ఇంట్లోకి వచ్చి పుస్తకాలు తడిసిపోయాయని ఆ బాలుడు ముఖ్యమంత్రికి వివరించారు. భవిష్యత్తులో వరద పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తానని ముఖ్యమంత్రి బాలుడికి ధైర్యం చెప్పారు. ఆయా ప్రాంతాలను పరిశీలించిన తర్వాత ముఖ్యమంత్రి తీసుకోవలసిన చర్యలపై జీహెచ్ఎంసీ కమిషనర్, హైడ్రా కమిషనర్లకు, సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

## త్వరలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. మౌలిక సౌకర్యాల కల్పనలో బెంగళూరు రోల్‌మోడల్‌గా నిలిచిందని కొనియాడారు. ప్రపంచంలో భారత్ మూడో అతి పెద్ద మెట్రో నెట్‌వర్క్ కలిగి ఉందని తెలిపారు.భారత్ వేగవంతమైన అభివృద్ధిని నమోదు చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. 2014లో భారత్‌లో కేవలం 74 విమానాశ్రయాలే ఉన్నాయని.. ప్రస్తుతం ఆ సంఖ్య 160కి చేరిందని తెలిపారు. ఆరోగ్యం విద్యా రంగాల్లో కీలక మార్పులు తీసుకువచ్చామని.. త్వరలో భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

## చివరి పొలాల వరకు సాగునీరు..

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ప్రభుత్వం రికార్డు సమయంలో కాల్వల విస్తరణ పనులు చేపట్టిందని, అందువల్లే ప్రస్తుతం హంద్రీ-నీవా కాల్వల్లో అత్యధిక సామర్థ్యంతో నీటి ప్రవాహం కొనసాగుతోందని వివరించారు.ప్రతి ప్రాజెక్టు, ప్రతి చెరువు నింపి, చివరి ఆయకట్టు భూమిని తడపాలన్నదే తమ ఆశయమని స్పష్టం చేశారు. ప్రస్తుతం కాల్వల్లో ప్రవహిస్తున్న జలాలు రైతుల ఆశలను నెరవేర్చుతున్నాయని, వారి ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం తమ ప్రభుత్వ సంకల్పానికి మరింత బలాన్నిస్తోందని చంద్రబాబు తెలిపారు.

## రాహుల్ గాంధీకి కర్నాటక ఎన్నికల అధికారి నోటీసులు..!

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టవచ్చని సీఈవో అన్బుకుమార్ నోటీసుల్లో పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ప్రజంటేషన్‌లో చూపించిన టిక్ మార్క్ చేసిన పత్రం పోలింగ్ అధికారి జారీ చేసిన పత్రం కూడా కాదని వెల్లడైందని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు ఎన్నికలను ఈసీ కొరియోగ్రఫీ చేస్తోందని ఆరోపించారు. ఈ సమావేశంలోనే మహదేవపుర నియోజకవర్గంలో ఫేక్ ఓటర్ల నమోదు, ఫేక్ చిరునామాలు, ఒకే చోట బల్క్ రిజిస్ట్రేషన్ ద్వారా లక్షకుపైగా ఓట్లను దొంగిలించినట్లుగా రాహుల్ ఆరోపించారు. ఇది ఎన్నికల కమిషన్ డేటా అని.. ఈ సమాచారాన్ని ఎవరూ తిరస్కరించలేరన్నారు. అయితే, ఈసీని మరోసారి టార్గెట్ చేస్తూ votechori.in వెబ్‌సైట్‌ను లాంచ్ చేశారు. ఇందులో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## బిజెపి తీర్థం తీసుకున్న గువ్వల

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించి ఓట్లు వేసి గెలిపిస్తే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలన చూశారు కాబట్టి ఒక దఫా బిజెపికి అధికారం ఇచ్చి చూడండి అని ఆయన కోరారు.ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఫేక్ ఓట్లు, ఓట్ల చోరీ అంటూ కొత్త రాగం అందుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాంచందర్ రావు విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుపొందినప్పుడు ఫేక్ ఓట్లు, ఓట్ల చోరీ గుర్తు రాలేదా? అని ఆయన ప్రశ్నించారు. బిజెపి ఓడినా, గెలుపొందినా ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తుందని ఆయన తెలిపారు.మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రసంగిస్తూ దేశ భక్తి కలిగిన అనేక మంది ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. ప్రధాని మోడి ప్రతి పేద వాడికి సంక్షేమం, ప్రభుత్వ ఫలాలు, గౌరవం అందాలని ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. నిబద్ధత గల కార్యకర్తగా పని చేస్తానని గువ్వల తెలిపారు.

## వృథాగా పోతున్న నీటిని వినియోగించుకోవడానికి కృషి చేస్తున్నాం: భట్టి

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ..ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చేందుకు గానూ వృథాగా పోతున్న నీటిని వినియోగించుకోవడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నామని, పని చేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు వస్తుందని అన్నారు. నాగార్జున సాగర్ కెనాల్ వల్లే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఆదిలాబాద్ ఐటి టవర్ పురోగతిపై కెటిఆర్ హర్షం

**హైదరాబాద్,ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):** నల్గొండ, వరంగల్, కరీనగర్, నిజాబాబాద్ లో ఐటి హబ్ లు ఏర్పాటు చేశామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ఆదిలాబాద్ ఐటి టవర్ పురోగతిపై కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పుడు ఆదిలాబాద్ కూడా ఐటి టవర్ల జాబితాలోకి చేరిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ సంకల్పాన్ని కొనసాగిస్తుందని ఆశిస్తున్నానని కెటిఆర్ పేర్కొన్నారు.



## పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక..

(మొదటి పేజీ తరువాయి)

550 మందిపై బైండోవర్ కేసులు నమోదయ్యాయి. పులివెందుల, ఒంటిమిట్టలో ఉప ఎన్నిక నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. రెండు ప్రాంతాల్లో 1100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పులివెందులలో ఇప్పటికే 550 మందిపై బైండోవర్ కేసులు పెట్టామని తెలిపారు. అనుమానిత వ్యక్తులపై పోలింగ్ రోజు గృహ నిర్బంధం చేస్తామని పేర్కొన్నారు. మీడియాపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచుతామని చెప్పారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ సందర్భంగా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.ఇవాళ సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో.. 5 గంటల తర్వాత నుంచి స్థానికేతరులు గ్రామాల్లో ఉండటానికి వీల్లేదని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎక్కడా ఎటువంటి అల్లర్లు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తామని వెల్లడించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దేవాదుల ప్రాజెక్టు పూర్తికి కట్టుబడి ఉన్నాం: ఉత్తమ్



**ఏటూరునాగారం,ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):** కాళేశ్వరం నివేదిక చూసి నిర్ఘాంతపోయామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. గత పాలకుల అవినీతి, అసమర్థత వల్లే కూలిపోయిందని కమిషన్ చెప్పిందని పేర్కొన్నారు. ఆదివారం ఆయన, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో కలిసి ములుగు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా దేవాదుల పంపుహౌస్‌ను పరిశీలించి.. పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వానికి దేవాదుల అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు భూసేకరణ కోసం రూ.67 కోట్లు అవసరం అవుతుందని చెప్పారు. పెండింగ్ బిల్లులు కూడా త్వరగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉత్తమ్ మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని ముంపు ప్రాంతాలకు పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భూసేకరణపై కలెక్టర్లు త్వరగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆ తర్వాత కాళేశ్వరం విషయంలో గత బిఆర్ఎస్‌పై ఉత్తమ్ విమర్శల వర్షం కురిపించారు. "కాళేశ్వరం డిజైన్ చేసింది వారే.. కూలిపోయింది వారి హయాంలోనే. కాళేశ్వరం నివేదికపై ఎలాంటి రాజకీయాలు లేవు. నీటిని 3 బ్యారేజీల్లో నిల్వ ఉంచొద్దని ఎన్‌డిఎస్ఎ స్పష్టంగా చెప్పింది. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టి తీరుతాం" అని ఉత్తమ్ అన్నారు.

## రూ.998 కోట్లతో కండ్లకోయలో ఐటీ పార్కు

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ సౌధాన్ని రూ.998 కోట్లతో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఐటీ పార్కులో కార్యాలయ భవనాలు, వాణిజ్య కేంద్రం, హోటల్, నివాస భవనాలు, ఆతిథ్య కేంద్రాలు, వాణిజ్య సముదాయాలుంటాయి. 100 కంపెనీలకు అందులో వసతి కల్పించి, లక్ష మందికి ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం.దీనికోసం ఐటీ సౌధం ఉమ్మడి అభివృద్ధి పేరిట రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్ఐఐసీ) ప్రైవేటు సంస్థల నుంచి ప్రతిపాదనలు కోరింది. ఒకే సంస్థ లేదా వివిధ సంస్థలతో కూడిన కన్సార్షియాల నుంచి బిడ్లను ఆహ్వానించింది. ఈ భారీ ప్రాజెక్టుకు సీఎం కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని 2022లో ఫిబ్రవరి 17న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఇందులో నిర్మించే ఐటీ సౌధంలో ఐటీ, దాని అనుబంధ కార్యకలాపాలకు 11 లక్షల చదరపు అడుగులు, ఐటీయేతర కార్యకలాపాలకు 11 లక్షల చదరపు అడుగులు కేటాయించేలా ప్రతిపాదించారు. నిర్మాణానికి ముందుకొచ్చే సంస్థ టీఎస్ఐఐసీతో ఒప్పందం చేసుకుని ఐటీ సౌధాన్ని నిర్దేశించిన గడువులోపు నిర్మించి అప్పగించాలి. కేటాయించిన మొత్తం 10.12 ఎకరాల స్థలంలో 40 మీటర్ల ఎత్తులో 14 అంతస్తులు 22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఐటీ పార్కును నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## దేవుడి మీద నమ్మకం ఉంది.. అంతిమంగా ధర్మమే గెలుస్తుంది..

### • పులివెందుల ఎన్నికపై జగన్ కీలక వ్యాఖ్యలు



**పులివెందుల, ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):** ఏపీ సీఎం చంద్రబాబు అప్రజాస్వామిక, అరాచకవాదని, రౌడీ రాజకీయాలు తప్ప ప్రజల అభిమానాన్ని, ప్రజల మనసును గెలుచుకుని రాజకీయాలు చేయరని, కుట్రలు చేసి, దాడులు, దౌర్జన్యాలు చేసి, అబద్ధాలు చెప్పి, మోసాలుచేసి, వెన్నుపోట్లు పొడిచి కుర్చీని లాక్కోవాలని చూస్తారని అనడానికి మరోమారు మన కళ్లెదుటే రుజువులు కనిపిస్తున్నాయని వైఎస్ జగన్ విమర్శించారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ ఆయన చేస్తున్న నిస్సిగ్గు, బరితెగింపు రాజకీయాలే దీనికి సాక్ష్యాలు అని అన్నారు.ముఖ్యమంత్రిగా తనకున్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ చంద్రబాబు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగనీయ కుండా, కుట్రపూరితంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు, ఆయన అడుగులకు మడుగులొత్తే కొంతమంది అధికారులు, టీడీపీ అరాచక గ్యాంగులు, ఈ గ్యాంగులకు కొమ్ముకాసే మరి కొంతమంది పోలీసులు వీరంతా ముఠాగా ఏర్పడి అక్కడి ఎన్నికను హైజాక్ చేయడానికి దుర్మార్గాలు, దారుణాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించిన జగన్.. చంద్రబాబు అమలు చేస్తున్న కుట్రపూరిత పథకాన్ని వివరించారు. '1. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీల్లో ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది మొదలు పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయి. వందలమంది వైసీపీ, నాయకులను కార్యకర్తలను బైండోవర్ చేశారు. తమ జీవితంలో ఎప్పుడూ పోలీస్‌స్టేషన్ గడపతొక్కని వారిని, ఎలాంటి కేసులు లేనివారిని కూడా బైండోవర్ చేసి, వైసీపీ తరఫున పనిచేస్తున్నవారిని, ప్రచారంచేస్తున్న వారిని పోలీసులను ఉపయోగించుకుంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇది ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.2. ఎన్నికల్లో భయాన్ని నింపడానికి ఆగస్టు 5న పులివెందులలో ఓ వివాహానికి హాజరైన వైయస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ గ్యాంగులు దాడిచేశాయి. ఈ ఘటనలో అమరేష్‌రెడ్డి, సైదాపురం సురేష్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. అడ్డుకోబోయిన పెళ్లివారిని, శ్రీకాంత్, నాగేశ్, తన్మోహన్ రెడ్డి తదితరులపైనా దాడికిదిగారు. ఈ ఎన్నికల్లో వైసీపీ తరఫున పనిచేస్తే ఇలానే దాడులు చేస్తామంటూ హెచ్చరికగా దీనికి పాల్పడ్డారు. 3. ఆగస్టు6న ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న బీసీ యాదవ సామాజికవర్గానికి చెందిన వైసీపీ MLC రమేష్ యాదవ్, వైసీపీ నాయకుడు వేల్పుల రామలింగారెడ్డిలను హత్యచేయడమే లక్ష్యంగా నల్లగొండువారిపల్లెవద్ద వారు ప్రయాణిస్తున్న కారుపై టీడీపీ గ్యాంగులు కర్రలు,రాళ్లు, రాడ్లతో దాడిచేసి, వీరిని తీవ్రంగా గాయపరిచారు. కారును బద్దలు కొట్టారు. పెట్రోల్ పోసి ఆ కారుకు నిప్పంటించే ప్రయత్నంకూడా చేశారు. రమేష్ యాదవ్‌కు గాయాలుకాగా, తీవ్రగాయాలతో రక్తం ఓడుతున్న వేల్పుల రామలింగారెడ్డిని ఆస్పత్రిలో చేర్పించారు. లా అండ్ ఆర్డర్ కాపాడాల్సిన పోలీసులు పూర్తిగా ప్రేక్షకపాత్ర వహించారు. వైసీపీ నాయకులెవ్వరినీ పల్లెల్లో తిరగనీయకూడదని, ఒకవేళ అలా చేస్తే ఈరకంగా దాడులు చేస్తామన్న సంకేతాలు ఇవ్వడానికే టీడీపీ గ్యాంగులతో ఈ దారుణాలకు ఒడిగట్టారు. 4. తప్పు చేసిన వారిని అరెస్టులు చేయాల్సింది పోయి, ఆగస్టు 6, మధ్యాహ్నం 3.30గంటలకు వైసీపీ నాయకులపై తప్పుడు కేసు పెట్టారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రామలింగారెడ్డిపై దాడిచేసిన వారిలో ఒక్కరిని కూడా పోలీసులు అరెస్టు చేయకపోగా, జరగని ఘటనను జరిగినట్టుగా ఒక తప్పుడు ఫిర్యాదును సృష్టించి, దాని ఆధారంగా బాధితుడైన వేల్పుల రాము సహా మరొక 50 మందిని నిందితులుగా పేర్కొంటూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసుపెట్టారు. ఈ తప్పుడు కేసును వాడుకుని, ఇప్పటికే పలు అరెస్టులు చేశారు. పోలింగ్ రోజున మరింతమంది వైసీపీ నాయకులు, కార్యకర్తలను నిర్బంధించే కుట్రను అమలు చేస్తున్నారు. 5. ఆగస్టు8, వైసీపీకి చెందిన ఒక నాయకుడ్ని బెదిరించి, భయపెట్టి, ప్రలోభపెట్టి, తమవైపు లాక్కుని, అలా పార్టీ మారిన వ్యక్తి నుంచి తప్పుడు ఫిర్యాదు తీసుకుని, తప్పుడు కేసుపెట్టి, దాని ఆధారంగా వైసీపీకి చెందిన రాఘవరెడ్డి, గంగాధరరెడ్డి, వైయస్.భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకరరెడ్డిలకు నోటీసులు జారీచేశారు. 6. ఆగస్టు8: అధికారపార్టీతో చేతులు కలిపిన అధికారులు, వైసీపీ ఓట్లను తగ్గించేందుకు పల్లెల పోలింగ్ బూత్‌లను ఆ గ్రామాల్లో కాకుండా పక్క గ్రామాలకు మార్చారు. ఓటు వేయాలంటే రెండు గ్రామాల ప్రజలు 2 కి.మీ, మరో రెండు గ్రామాల ప్రజలు 4 కి.మీ దూరం వెళ్లాల్సి ఉంటుంది. పులివెందుల జడ్పీటీసీలో 10,601 ఓట్లు ఉంటే అందులో దాదాపు4వేల మంది ఓటర్లను, పక్కా వైసీపీకి చెందిన గ్రామాలకు చెందినవారిని ఈ రకంగా ఇబ్బందిపెట్టి, వీళ్లు ఓటేయడానికి వెళ్లే క్రమంలో వారిని వెళ్లనివ్వకుండా బెదిరించడం, భయపెట్టడ్డం, భౌతిక దాడులకు దిగడం, ఓటు వేయనీయకుండా అడ్డుకుని, తద్వారా ఓటింగ్‌ను తగ్గించడం, బూత్‌లను ఆక్రమించుకుని రిగ్గింగ్‌కు పాల్పడ్డం, చంద్రబాబు ఈ మాదిరి కుట్ర చేస్తున్నారు.

## ఏ ఓటర్ పేరును జాబితా నుంచి తొలగించబోం..!

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలను తిరస్కరిస్తూ.. అర్హత ఉన్న ఏ ఓటరు పేరును జాబితా నుంచి తొలగించబోమని పేర్కొంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాంపెయిన్‌పై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. పలు రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆరోపణలు రాగా.. సుప్రీం ఎన్నికల సంఘాన్ని సమాధానం చెప్పాలని ఆదేశించింది.

## ప్రాణాలు పణంగా పెట్టి శత్రువులను హతమార్చాం: ఉపేంద్ర ద్వివేది

**ఢిల్లీ:ఆగస్ట్ 10(తెలుగు-వెలుగు):** ఆపరేషన్ సిందూర్ తో పాక్ కు చెక్ పెట్టామని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. కేంద్ర ప్రభుత్వం త్రివిధ దళాలకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రువు కదలికలు ఎలా ఉండబోతున్నాయో.. తాము ఏం చేయబోతున్నామో తమకు తెలియదు. దీనినే గ్రే జోన్ అంటారు. ఈ గ్రేజోన్ లో ఉన్నప్పటికీ ప్రాణాలు పణంగా పెట్టి శత్రువులను హతమార్చామని తెలియజేశారు. ధ్వంసం చేసిన 9 ఉగ్రస్థావరాల్లో 7 స్థావరాలను ముందే టార్గెట్ చేశామని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విరాళాల వెల్లువ

- మాజీ వార్డ్ సభ్యులు గోపాల క్రిష్ణ 51000 విరాళం
- తన పుట్టిన రోజు సందర్భంగా 21000 విరాళం ఇచ్చిన నల్లమోని శ్రీధర్





దేవాలయ అభివృద్ధి లో భాగంగా తన పుట్టిన రోజు సందర్భంగా నల్లమోని శ్రీధర్ 21000- చెక్ నూ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సిములు కు అందచేసినారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఒగ్గు కిషోర్, గంధం ఆనంద్, సాయి ఇశ్వర్ రెడ్డి, భూపల్, శ్రీనివాస చార్యులు,సూరిశెట్టి నర్సిములు, వేముల బాలరాజ్,పులిపాటి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు

## నటి విజయశాంతిని కలుసుకున్న శ్రీ సరస్వతి కళా పీఠం సభ్యులు





ప్రముఖ నటి, ఎమ్మెల్సీ విజయ శాంతిని మర్యాదపూర్వకంగా కలుసుకొన్న శ్రీ సరస్వతి కళా పీఠం సభ్యులు. హైదరాబాద్ లోని విజయశాంతి స్వగృహంలో ఆమెను కలుసుకొని పలు విషయాలను కళాపరంగా చర్చించుకున్నారు. శ్రీ సరస్వతి కళాపిటం నిర్వాహకురాలు రోజా మధిర, పరుచూరి విజయలక్ష్మి, రత్నకుమారి, రమణి హరి, ఎంతో ఆత్మీయంగా వారు పలకరించారు. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కేప శ్యామలతో కలిసి విజయశాంతిని కలిసి కబుర్లు చెప్పడం జరిగింది. అదేవిధంగా కళాకారుల బృందం శ్రీ సరస్వతి కళా పీఠం తరపున ఆమెను గౌరవంగా సత్కరించడం జరిగింది.

## సుబ్బారెడ్డికి ఎమ్మెల్యే నల్లమిల్లి శుభాకాంక్షలు

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి):** బిక్కవోలు మండలం బలభద్రపురం వ్యవసాయ పరపతి సహకార సంఘం అధ్యక్షునిగా తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి ఎంపికయ్యారు. ప్రభుత్వం సుబ్బారెడ్డి ఎంపిక పై అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ సుబ్బారెడ్డి కి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి శుభాకాంక్షలు తెలపగా పలువురు ఎన్డిఏ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.



## శ్రీ లక్ష్మీ గణపతి "ఉత్సవ రాట" ప్రతిష్టించిన ఎమ్మెల్యే దంపతులు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి):** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం అత్యంత సుప్రసిద్ధ ఆలయమని దేశ విదేశాల్లోని తెలుగు వారంతా ఈ ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారని "అనపర్తి"ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు.ఆదివారం ఈ నెలలో రానున్న "వినాయక చవితి" ఉత్సవాలు పురస్కరించుకుని బిక్కవోలు ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు "ఉత్సవ రాట"ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే సత్సంకల్పంతో ముందుకెళ్లడం గ్రామస్తులు కూడా సహకరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయ నిర్మాణం చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా తీసుకొచ్చి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని నల్లమిల్లి చెప్పారు. అదేవిధంగా బిక్కవోలులో గల అత్యంత ప్రసిద్ధిగాంచిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, గొల్లల మామిడాడలో గల కోదండ రామస్వామి ఆలయం, సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకెళ్లడం జరుగుతుందని ఇవన్నీ లక్ష్మీ గణపతి ఆశీస్సులతో పూర్తి కావాలని కోరుకుంటున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కర్రి వెంకటరామారెడ్డి,రావాడ నాగు, ఇంకా పలువురు ఎన్ డి ఏ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇది ప్రజాపాలన కాదు ప్రజలను దోపిడీ చేసే పాలన....

**పెంచిన బస్సు చార్జీలు వెంటనే తగ్గించాలి....**

**పేద మధ్య తరగతి జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం....**

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్...**




రాఖీ పండుగ సందర్భంగా షాద్నగర్ బస్టాండ్ లో రద్దీగా కనబడుతున్న జనం ఇదే అదునుగా భావించినటువంటి ప్రభుత్వం టికెట్ రేటు పై 50 శాతం పెంచి పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై భారం చూపుతుంది... ఒకపక్క కూలీ చేసుకుంటే కానీ గడవ లేని జీవితాలు ప్రభుత్వాలేమో ఈ విధంగా వాళ్ల దగ్గర నుండి పండగలను ఆదునుగా చేస్కుకొని దోపిడీ చేస్తున్నటువంటి పరిస్థితి.... కాబట్టి వెంటనే పెంచినటువంటి బస్సు చార్జీలను తగ్గించాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం.. జనాలతో బస్టాండ్ ఫుల్లు... బస్సులు మాత్రం నిల్లు... ప్రజల ఇబ్బందులను అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉచిత బస్సు పతకం పజలకు ఒక శాపంగా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలకులను సూటిగా ప్రశ్నిస్తున్నారు.. పండగ వేళల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన ప్రభుత్వం.. కనీస సౌకర్యాలు కల్పించడం లో పూర్తిగా విఫలం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేసారు... పండగ సమయాల్లో చార్జీలు పెంచే విషయం లో ఉన్న శ్రద్ధ.... కనీసం ప్రజల సౌకర్యార్థం బస్సులను పెంచక పోగా ఉన్న వాటిలో తగ్గించటం చాలా బాధాకరం... గత ప్రభుత్వం తెలంగాణ రాష్టాన్ని తొమ్మిది సంవత్సరాల ఆరు నెలలు పాలించి తెలంగాణ ఆర్టీసీని అప్పుల ఉబిలో కి నెట్టేసింది.... ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పతకం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని అదొగతి పాలు చేస్తున్నారు..., తెలంగాణ ఆర్టీసీ లో డ్రైవర్ లు లేక.. కండక్టర్లు.. లేక.. సమయానికి బస్సులు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారు... ఉచిత బస్సు పతకం... లేకున్నా డబ్బులు పెట్టి టికెట్ తీసుకొని అయినా సరే సమయానికి వెళ్లే విదంగా ప్రభుత్వం బస్సులను పెంచాలని... వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, శివ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 11న నులి పురుగుల నివారణ దినోత్సవం

**కార్యక్రమం విజయవంతం చేయండి**


**షాద్ నగర్ డిప్యూటీడిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి**



నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని షాద్ నగర్ డిప్యూటీడిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం ఆగస్టు 11న జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మన షాద్ నగర్ డివిజన్లోని అన్ని గ్రామాలలో లోని 1 నుండి 19 సంవత్సరంలో లోపు పిల్లలందరూ కూడా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోనీ అంగన్వాడి స్కూళ్లలో మరియు జూనియర్ కాలేజీలలోని పిల్లలందరికీ జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఆల్బెండజోల్ మాత్రలను మింగించే కార్యక్రమములో అందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని డాక్టర్ వి విజయలక్ష్మి తెలియజేశారు. షాద్ నగర్ డివిజన్లో 273 ప్రభుత్వ పాఠశాలలు, 87 ప్రైవేట్ పాఠశాలలు, 320 అంగన్వాడి స్కూలు మరియు 9 ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలలు లోని మొత్తం 87642 మంది విద్యార్థులకు రేపు ఆల్బెండజోలు మాత్రలు వేస్తున్నామని డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ ఆల్బెండజోళ్ళు మాత్రలు విద్యార్థులు వేసుకోవడం వలన వారి పేగులలో ఉన్న నులిపురుగులను నివారించడమే కాకుండా, విద్యార్థులలో రక్తహీనతను తగ్గించేందుకు మరో విద్యార్థులలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు దోహదపడతాయని డాక్టర్ బి విజయలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా షాద్నగర్ డివిజన్లోని ప్రజలందరికీ పరచడమేమనగా.. 1 నుండి 19 సంవత్సరంలో పిల్లలందరూ కూడా ఆల్బెండజోలు మాత్రలు రేపు మింగేటట్లుగా వారి యొక్క తల్లిదండ్రులు చూడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 122 మంది వైద్య సిబ్బంది, 286 మంది ఆశాలు, 318 మంది అంగన్వాడీ టీచర్లు మరియు 360 మంది ఉపాధ్యాయులు పాల్గొంటారని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు..


## పుంజారి శివశంకర్ 96వ జయంతి సందర్భంగా బీసీ సేన నివాళులు

**బీసీ సేనజిల్లెడు చౌదరిగుడా మండల మహిళ అధ్యక్షురాలు జయ శ్రీకాంత్**




పుంజారి శివశంకర్ 96వ జయంతి సందర్భంగా బీసీ సేన నివాళులు అర్పించించారు. ఈ సందర్భంగా బీసీ సేనజిల్లెడు చౌదరిగుడా మండల మహిళ అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ మాట్లాడుతూ.. పుంజాల శివ శంకర్ గారు 1929 ఆగస్ట్ 10న తెలంగాణా రాష్ట్రంలోని మామిడిపల్లి (రంగారెడ్డి జిల్లా)లో జన్మించారు. పుంజాల శివ శంకర్ భారత రాజకీయాల్లో ఒక వినూత్న రాజకీయ నాయకుడిగా, స్వీయంగా తయారైన వ్యక్తిగా తేనాలి, కుల, సామాజిక సమతుల్యత కంటే గౌరవాకాంక్షతో అనేక చర్యలతో గుర్తింపు పొందారు. కార్యక్రమాల నేత, న్యాయవ్యవస్థలో సమానత్వాన్ని ప్రచారం చేసిన మరియు జనాభారత సేవకు నియమించిన నాయకురాలు.అంతేకాకుండా బీసీల కోసం పుంజాల శివ శంకర్ గారి కృషిరిజర్వేషన్ల బలోపేతం.. 1980లలో కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఉండగా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలు, విద్యలో రిజర్వేషన్లు విస్తరించడానికి మద్దతు ఇచ్చారు. న్యాయవ్యవస్థలో ప్రతినిధిత్వం: 1981లో న్యాయమూర్తులకు ప్రసంగిస్తూ, ఉన్నత న్యాయస్థానాల్లో పై కులాల ఆధిపత్యం ఉందని, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎక్కువ అవకాశం ఇవ్వాలని బహిరంగంగా చెప్పి చరిత్రాత్మకంగా నిలిచారు.పార్లమెంటులో బీసీ సమస్యలు: బీసీల సంక్షేమం, విద్యా వేతనాలు, గ్రామీణ అభివృద్ధి అంశాలను పదేపదే లేవనెత్తి, బీసీ ప్రాధాన్యం ఉన్న నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేశారు. ఇలాంటి వ్యక్తి మన జిల్లా వాసి అయినందుకు అందరం ఎంతో గర్వపడాల్సిన విషయం అని పేర్కొన్నారు..

## కూకట్పల్లిలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...









**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కూకట్ పల్లి శ్రీ గోదా కృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మిత్రుడు మహేష్ గౌడ్ ఆహ్వానం మేరకు కందుకూరి సత్యనారాయణ చారి, వెంకటలక్ష్మి దంపతుల కూతురు కావ్యశ్రీ, అల్లుడు రాజు వివాహ వేడుకలో పాల్గొనీ నూతన వధూవరులను వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందించి ఆశీర్వదించారు. అలాగే గాజుల రామారావు జరిగిన పేరాల వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులైన కావ్య చంద్రావు దంపతులను ఆశీర్వదించారు. కూకట్పల్లిలోని మైత్రి నగర్ కాలనీలో మిత్రులు శ్యాం కుమార్ ఆహ్వాన మేరకు వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే మద్దుల బాల నరసింహారెడ్డి కూతురు సోనియా రెడ్డి అల్లుడు శివారెడ్డి వివాహ వేడుకల్లో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక


**గొల్లపల్లి (తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఎలక్షన్ ఆఫీసర్ క్యాశ గంగాధర్ రాజమౌళి పెద్దయ్య రత్నయ్య గార్ల ఆధ్వర్యంలో ఎలక్షన్స్ నిర్వహించగా గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ ఎన్నికల్లో భాగంగా ఆదివారం రోజున అధ్యక్షునిగా పోలుకల రాజ గణేష్ చారి ప్రధాన కార్యదర్శి గా దేవరకొండ కరుణాకర్ ఉపాధ్యక్షులుగా ఎదులాపురం లక్ష్మణ్ చారి సజ్జనపు అశోక్ మునిగంటి ఉమాశంకర్ కోశాధికారిగా ఎదులాపురం భాస్కర చారి గౌరవ అధ్యక్షులు తాడూరి సత్యనారాయణ శ్రీ కోటి భూమయ్య మరియు కార్యవర్గ సభ్యులుగా మారుపాక రాజన్న గోపి రాజేందర్ మల్లేశం నిరంజనా చారి గెలుపొందడం జరిగింది



తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

## జయానగర్ ఏ ఎం వై స్పోర్ట్స్ అరేనాలో ఎన్ వి ఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫెస్ట్...






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కూకట్‌పల్లి జయానగర్ ఏ ఎం వై స్పోర్ట్స్ అరేనాలో ఎన్ వి ఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫెస్ట్ ను వివేకానంద నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు డా. ఎన్. వంశి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో స్థానిక యువతతో పాటు పలువురు క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించి ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా స్నేహభావం, ఐక్యత పెంపొందించడమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు. గెలుపోటములు సహజం అని వాటిని వ్యక్తిగతంగా తీసుకోవద్దని గెలిచిన వారినీ అభినందించాలి,ఓడిన వారిని గౌరవించాలని తెలిపారు. యువత క్రీడలలో చురుకుగా పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు దేశానికి గౌరవం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ గౌడ్, గోపాల్ రావు,వేణు, రేపన్ రాజు,కృష్ణ , తదితరులు క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతదేశాన్ని అస్థిరపరిచేందుకు అగ్ర రాజ్యాలు ఆంక్షలు: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో( అనపర్తి):** భారతదేశాన్ని అస్థిరపరచాలని అనేక శక్తులు ప్రయత్నిస్తున్నాయని భారతదేశం ఆర్థిక వ్యవస్థలో ముందుకు పోతున్న తరుణంలో దాన్ని తట్టుకోలేక అగ్ర రాజ్యాలు భారతదేశాన్ని అస్థిరపరిచేందుకు అనేక ఆంక్షలు విధిస్తున్నాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రామవరం నుండి అనపర్తి వరకు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా అనపర్తి రైల్వే స్టేషన్ వద్ద నుండి గాంధీ విగ్రహం వరకు జాతీయ జెండాలతో పాదయాత్ర చేపట్టి గాంధీ మహాత్మునికి పూలమాలవేసి ఎమ్మెల్యే నల్లమిల్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిజెపి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఈ నెల 10 నుండి 15 వరకు దేశభక్తిని చాటే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి,పెద్ద ఎత్తున ఎన్డీఏ నేతలు, మహిళ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ గోదాంలో చెలరేగిన మంటలు

**కోరుట్ల ఆగస్ట్ 10:** మెట్ పల్లి పట్టణంలోని వ్యవ సాయ మార్కెట్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గోదాం ఇంచార్జ్ బూరం సురేష్ తెలి పిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని గోదాంలో మంటలు చెలరేగాయి.స్థానికులు సమాచార మిచ్చిన వెంటనే గోదాం ఇన్చార్జి సురేష్ పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించా రు. దీంతో మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పే ప్రయత్నం కొన సాగుతోంది. గోదాంలో వాడకానికి పనికిరాని దాదాపు రూ.తొమ్మిది లక్షల విలువైన గన్నీ సంచులు ఉండగా, వాటిలో సుమారు పది వేల గన్నీ సంచులు ఉపయోగించదగినవిగా ఉన్నాయని అధికారులు తెలిపా రు. ఈ ఘటనలో భారీ నష్టం జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తు న్నారు. అగ్ని ప్రమాదానికి గల కా రణాలు స్పష్టంగా తెలియరాలేదు.గోదాంలోని ఒక కిటికీ తెరిచి ఉండటం వల్ల తాగుబోతుల పనా లేదా ఇతర కారణమేదైన ఉన్నాదేమో అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న మెట్ పల్లి డీఎస్పీ రాములు పరిస్థితిని పరిశీలిస్తున్నారు. డీఎస్పీ వెంట మెట్ పల్లి సిఐ అనిల్ ,మెట్ పల్లి, ఇబ్రహింపట్నం, ఎస్సై లు కిరణ్ కుమార్,అనిల్ లు ఉన్నారు

## మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరుగు 26 పిడిఎస్‌యు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**జైపూర్ మంచిర్యాల ఆగస్టు10:** ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మర్క్స్ భవన్ లో కరపత్రాలు విడుదలఈ సందర్భంగా పొడపంగి నాగరాజు, పీ డీ ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి.గురుకులాలకు పక్క భవనాలు నిర్మించి, ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగకుండా చూడాలి.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, ఖాళీగా ఉన్న టీచర్, ఎమ్. ఈ. ఓ, డి. ఈ. ఓ, పోస్టులను భర్తీ చేయాలి.పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్స్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమలు నిర్వహించడానికి, భవిష్యత్ కార్యాచరణ నిర్మించుకోవడానికి జరుపబోయే పీ డీ ఎస్ యు రాష్ట్ర రాజకీయ, శిక్షణ తరగతుల విజయవంతం కై మంచిర్యాల జిల్లాలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యాసంస్థలు ఆర్థికంగా, హార్థికంగా సహకరించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పి డి ఎస యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జగజంపుల తిరుపతి, పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల ...అనుబంధానికి ప్రతీక ...రాఖీ పండగ





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరీలింగంపల్లి:** కష్టసుఖాల్లో మేము మీకు అండగా ఉన్నామన్న భరోసాను అన్న తమ్ముళు అక్కా చెల్లెళ్లకు కల్పించడమే రాఖీ బంధం.అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లు ఆత్మీయ చిహ్నానికి,వారి మధ్య అనుబంధానికి ప్రతీకగా నిలిచేది రాఖీ పౌర్ణమి. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరులకు సోదరి మణులు రాఖీ కట్టి తమ ఆత్మీయత,అనురాగం అభిమానం చాటుకున్నారు. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు సోదరులకు సోదరీమణులు రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు.కాగా రాఖీ పండగ పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ మాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీకి చెందిన రాష్ట్ర అధికార ప్రతినిధి జూలీ బెనాల రాఖి ని బండి సంజయ్ చేతుకు కట్టి సోదర భావాన్ని పెంపొందించుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రతి అక్క చెల్లెళ్లకు రాఖీ పండగ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కొండలరావు, సుబ్బారెడ్డి ,ఇమామ్ హుస్సేన్, తో పాటు పలువురు బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజలంజ మోసం చేయడానికే జనహిత పాదయాత్ర

- బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ వైఖరి తెలపాలి.
- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు



**గద్వాల్ ప్రతినిధి ఆగస్ట్ 10:** ప్రజలను మభ్య పెట్టడానికే కాంగ్రెస్ ప్రభుత్వం జనహిత పాదయాత్రను చేపట్టిందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు.బిసిలకు 45 శాతం రిజర్వేషన్ లను తీసుకరాలేని వారు బీసీలను ముఖ్యమంత్రిని ఎలా చేస్తారాని అన్నారు. ఆదివారం అయిజ మండల కేంద్రంలో జిల్లా కార్యదర్శి శశి వర్మ తేజ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంకు ఆయన ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంతో పోరాడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను సాధిస్తామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు.ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మరోసారి రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించాడానికి జనహిత పేరుతో ప్రభుత్వం పాదయాత్రను చేపట్టిందన్నారు.స్థానిక ఎన్నికల్లో ఓట్లు రావని ముందస్తు ప్రణాళికతో పాదయాత్ర చేపట్టారని విమర్శలు చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశామని ప్రజలపై నమ్మకముంటే పాదయాత్ర చేయవల్సిన అవసరమేమని అన్నారు.విడుతల వారిగా యాత్రలు చేసి ప్రజలను మోసం చేయడానికి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ లపై తమ వైఖరి తెలపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్,కోశాధికారి సవారన్న, మరియు దాసు, శివన్న ఇతరులు పాల్గొన్నారు.


## చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహణ

- 48 మంది రక్త దాతల నుండి రక్తం సేకరణ

**చెన్నూరు ఆగస్టు 10:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మంచిర్యాల వారి సౌజన్యంతో చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రక్తదాన శిభిరం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగింది.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా డాక్టర్ కుదుషా గారు పాల్గొని,మాట్లాడారు.రక్తము దానం చేయడం వలన సమాజానికి చాలా మేలు జరుగుతుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అత్యవసరముగా రక్తము ఎక్కించడం వలన వారి ప్రాణాలు కాపాడడం జరుగుతుంది. ప్రసవ సమయంలో తల్లి,శిశువు ప్రాణాలను కాపాడవచ్చును. తలసేమియా వ్యాధి గ్రస్తులకు ప్రతీ మూడు నెలలకు తప్పనిసరిగా రక్తం అవసరం అవుతుంది.రక్త దాతలకు రక్తం దానం చేయడం వలన కాలేయ, గుండె, బి పి, షుగర్, క్యాన్సర్, లుకేమియా, పాలిస్తేమియా వంటి వ్యాధులు రావు పైగా రక్త దాతలు సంపూర్ణమైన ఆరోగ్యంతో జీవిస్తారు. రక్త దాన శిభిరం ఏర్పాటు చేసినందుకు చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు జాడి తిరుపతి, వారి బృందానికి అభినందలు. ఇలాంటి సమాజమునకు ఉపయోగపడే కార్యక్రమాలకు యువత మరింత ముందుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మంచిర్యాల చైర్మన్ గౌరవ అతిథిగా లయన్ కంకణాల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క రక్తదాత నుండి సేకరించబడిన రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చును.చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి గారు మాట్లాడుతూ రక్త దాతలకు పండ్లను సమకూర్చిన ఆర్య వైశ్య జై వాసవి వ్యవస్థాపకులు టి ఎల్ సుధాకుమార్ గారికి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్ గారికి చెన్నూరు లయన్స్ క్లబ్ సభ్యులకు, రక్త దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్పర్సన్ అయిన చెన్నూరు లయన్స్ క్లబ్ ఎక్సటెన్షన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, క్లబ్ కార్యదర్శి లయన్ సౌడం శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, లయన్ మాదాసు కిష్టయ్య, లయన్ బల్ల పోచన్న, కాప్స ప్రతాప్ సింగ్, బొల్లంపల్లి నాగరాజు, రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటి సభ్యులు శ్రీ కాసర్ల శ్రీనివాస్, నాతంగారి సత్యనారాయణ, పుట్ట కొండ య్య, పుట్ట శ్రీనివాస్, మంచాల వెంకన్న, ఉప్పులపు శ్రీధర్, కాసుల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.


## కుక్కలు బాబోయ్!!

### - కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించండి: మద్దెల దినేష్



**గోదావరిఖని: ఆగస్టు10:** గోదావరిఖని సింగరేణి స్టేడియంలో రోజు రోజుకి కుక్కల బెడదతో వాకర్స్ బెంబేలెత్తిపోతున్నారు. ప్రతిరోజు ఉదయం నగరంలోని ప్రజలకు ప్రధానమైన జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో వాకింగ్ తో పాటు వివిధ రకాల వయ్యమాలు కోసం వచ్చే వారు శూనకాలు గుంపులు గుంపులు గా వచ్చేసరికి వాటిని చూసి తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారని ఆదివారం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ కు చెందిన సంబందిత శాఖ అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. కుక్కలు గుంపులుగా తిరుగుతూ, ప్రజలపై దాడి చేయడం వలన ఇతర సమస్యలను కలిగిస్తాయని, ప్రజల జీవనానికి, భద్రతకు ముప్పుగా మారుతుందని వెంటనే సంబంధిత అధికారులు ప్రజలకు రక్షణగా చర్యలు చేపట్టాలని దినేష్ అధికారులను కోరారు.

## రైల్వే ద్వారా మెరుగైన బొగ్గు రవాణకు కృషి..!





**గోదావరిఖని: ఆగస్టు 10:** సింగరేణి, రైల్వే సంయుక్త సమీక్ష సమావేశం ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించారు. బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్‌లు, రైలు లింకేజీలు, బొగ్గు నిర్వహణ ప్లాంట్లు, రైలు కదలికను మెరుగుపరచడానికి రైల్వే మౌలిక సదుపాయాలపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బొగ్గు రవాణా కోసం రైల్వేలపై ప్రస్తుతం 75శాతం ఆధారడి వినియోగించడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. నైని కోల్ బ్లాక్‌లో ఉత్పత్తి, రైలు డిస్పాచ్‌లకు ఆటంకం కలిగించే మౌలిక సదుపాయాల అడ్డంకులను అధిగమించాలని అందుకు కావలసిన చర్యలు వెంటనే చేపట్టాలని సమీక్షించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ ఈడీ, చీఫ్ విజిలెన్స్ అధికారి బి వెంకన్న, రైల్వే బోర్డు సభ్యుడు దేవేందర్ కుమార్, దక్షిణ మధ్య రైల్వే సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైనా మాజీ మంత్రి

**మరిపెడ:- ఆగష్టు 10:** మున్సిపాలిటీ కేంద్రంలో బాషిపంగు మధుసూదన్, ఉమ దంపతుల నూతన గృహప్రవేశానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన, డోర్నకల్ నియోజకవర్గ మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్' మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మాజీ కో ఆప్షన్ సభ్యులు అయూబ్ పాషా , మాజీ కౌన్సిలర్ ఎడెల్లి పరశు రాములు,బాషిపంగు లక్ష్మయ్య, బాషిపంగు సురేష్, ఎడెల్లి సైదులు,బాషిపంగు కృష్ణ,గోల్కొండ వెంకన్న,సమీర్ స్టూడియో పక్రొద్దిన్ పాషా,నరేష్, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం,
11 ఆగస్టు 2025



# ఈ వలసేమిటి.. ఆషాఢభూతుల

# వరసేమిటి..?

**వీళ్ళు ఏమైనా తీస్ మార్ ఖాన్ లా..?**

**వార్డు ఒక చోట.. పోటీ ఇంకో చోట..**

**అందుబాటులో ఉండే వారికి అవకాశాలు ఇవ్వరా..?**

**స్థానికంగా ఉండకపోతే సమస్యలు ఎలా తెలుస్తాయి..?**

**షాద్ నగర్ మున్సిపాల్టీలో ప్రతిసారి జరుగుతున్నది ఇదేనా..!?**

**వలస అభ్యర్థులతో విసుగు చెందుతున్న జనం..**

**ఈసారి వలస అభ్యర్థులు వస్తే ఓడించాలని కంకణం..!**

**పార్టీ అగ్రనేతలు దీనిపై స్పందిస్తారా..???**

**వార్డు ప్రజల మనోభావాలను పట్టించుకుంటారా..?**

కౌన్సిలర్.. అంటే ఏమిటి.. వార్డులో ఉన్న వ్యక్తి అయి ఉండాలి.. వార్డు సమస్యలు పూర్తిగా తెలిసి ఉండాలి.. ఏదైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు వెంటనే అందుబాటులోకి రావాలి.. కానీ ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పోటీ చేస్తే.. సమస్య వచ్చినప్పుడు పరిగెత్తుకుంటూ ఇంటికి వెళ్లాలా.. ఫోన్లు ఎత్తకపోయినా ఎదురుచూస్తూ కూర్చోవాలా.. సెలబ్రిటీల కోసం ఎదురుచూస్తున్నట్లు వీళ్ళ కోసం ఎదురు చూడాలా.. తాతలు తండ్రులు మా పూర్వీకులు ఇక్కడే పుట్టారు.. అంటూ లొట్టపీసు లోల్లాయి కథలు చెబుతూ స్థానికులకు అవకాశం లేకుండా ఇతర వార్డులకు లగేత్తుకుపోయే రాజకీయ నాయకుల వరుస ఎన్నికల్లో మారనుందా? అంటే ఈసారి జనం అవుననే సమాధానం చెబుతున్నారు. ఇప్పటిదాకా షాద్ నగర్ మున్సిపల్ లో జరుగుతున్న తంతు ఇదే. కొన్ని వార్డులను మినహాయిస్తే చాలా వార్డుల్లో ఇతర వార్డులకు చెందిన నాయకులు పుట్టగొడుగుల్లో పుట్టుకొస్తున్నారు.. వీళ్ళు బ్రతికేది ఒకచోట పోటీ చేసేది మరోచోట.. ఇల్లు ఒకచోట ఉంటే పోటీ మరోచోట ఉంటుంది. పార్టీ పెద్దలతో తమకుండే పేరును వాడుకొని తమ ఇష్టం వచ్చిన వార్డుకు వెళ్ళిపోతున్నారు. వార్డులోనే ఉండి, వార్డు ప్రజల మధ్య పేరు తెచ్చుకొని పార్టీ కోసం నిరంతరం శ్రమించిన అభ్యర్థులు తీరా ఎన్నికల తరుణం వచ్చేసరికి అవకాశం చిక్కక అంధకారంలోకి వెళ్ళిపోతున్నారు. ఇదెక్కడి న్యాయం.. అంటూ ప్రశ్నిస్తున్నారు. స్థానికంగా అందుబాటులో ఉండని వార్డు కౌన్సిలర్లతో అవస్థలు పడుతున్నారు. ఒక్కసారి వాస్తవంలోకి వెళ్ళితే.. **ఇదీ చోద్యం..!** నియోజకవర్గంలో ముఖ్యంగా మూడు ప్రధాన పార్టీలు రాజ్యమేలుతుంటాయి. ఆ పార్టీలకు అన్ని వార్డుల్లో సేవకులు ఉంటారు. కార్యకర్త స్థాయి నుంచి, నాయకుల స్థాయి దాకా వార్డుల్లో ఉండి ఎప్పుడు ఏ కార్యక్రమాలు జరిగినా ముందు ఉంటూ సేవలు అందిస్తుంటారు. ఎమ్మెల్యే ఎలక్షన్లు, ఎంపీ ఎలక్షన్ల సమయంలో నాయకులకు వెన్నుముకగా ఉండి తమ తమ వార్డుల్లో ఆయా పార్టీలకు ఓట్లు వేయించి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తుంటారు కాదు కాదు ఊడిగం చేస్తుంటారు. ఈ నాయకుల్లో ఉండేది ఒకే ఒక ఆశ అవకాశం వస్తే ఆ పార్టీ తరపున కౌన్సిలర్ పోటీ చేసి




వార్డుకు సేవలు అందించాలని ఆలోచన. ఇందుకోసం ఐదేళ్లపాటు తమ వంతు సేవలు అందించి పార్టీని, పార్టీ ఉనికిని కాపాడుతుటారు. ఇలా ఒక్కో పార్టీ నుంచి ముగ్గురు, లేక నలుగురు టికెట్ మీద ఆశలు పెట్టుకుంటారు. తీరా ఐదేళ్లు దాటాక కౌన్సిలర్ ఎన్నికలు రాగానే ఆషాడం అల్లుళ్లలా వేరే వార్డుకు చెందిన నాయకులు ఎంట్రీ ఇస్తారు. ఎమ్మెల్యేలు, లేదా పార్టీ ఇన్చార్జిల దగ్గర తమకున్న పేరును, పేత్తనాన్ని ఉపయోగించుకొని తమకు సంబంధం లేని వార్డుల్లోకి వచ్చి పోటీకి దిగుతుంటారు. ఇక ఆ పార్టీ నాయకులను స్వతంత్ర అభ్యర్థులుగా కూడా పోటీకి దిగనివ్వకుండా అడ్డుకొని కంచవేస్తారు. చివరికి వీళ్ళు ఆ వార్డుల్లో గెలవాలన్న ఆయా వార్డు నాయకుల సహకారం కావాల్సిందే. తీరా గెలిచాక పెత్తనం తాము తీసుకొని తలలో పేనులా వీళ్లను తీసిపారేస్తుంటారు. ఇది ఇప్పటిదాకా జరుగుతున్న కథ. షాద్ నగర్, ఫరూక్ నగర్ ప్రాంతాల్లో గత ఎన్నికల్లో కూడా ఎవరెవరు ఎక్కడివారో ఎక్కడ పోటీ చేసి గెలిచారు బేరిజు వేసుకుంటే తెలుస్తుంది. **ప్రగతి ఎలా సాధ్యం..** ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి, ఎంపీ స్థాయి వ్యక్తి రాజధానిలో ఉన్నాడంటే అర్థం ఉంది.. అతను అక్కడ ముఖ్యమంత్రిని, మంత్రులను కలవడం, ఇక్కడ నియోజకవర్గానికి కావలసినవి తీసుకురావడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. కానీ వార్డు సభ్యుడు లేదా కౌన్సిలర్ తమ వార్డుల్లో ఉండకుండా ఎక్కడో ఇండ్లు కట్టుకుని ఉంటే ప్రజల సమస్యలు ఎలా తీరుతాయి. వర్షాకాలం వస్తే వర్షానికి వీధులన్నీ మురుగుపాలై నాన అవస్థలు పడుతుంటారు. కౌన్సిలర్ కు ఫోన్ చేస్తే ఎత్తడు.. అతనికి విషయం తెలియాలంటే ఆయనగారి ఇంటికి పరిగెత్తుకుంటూ వెళ్లాలి.. ఇవన్నీ వార్డులో ఉన్న నాయకులు అయితేనే త్వరగా సాధ్యం అవుతాయి. ఇక్కడి నుంచో వలస వచ్చిన వాళ్ళకి ఇక్కడి వార్డులకు ఏమైనా చేయాలనే ప్రేమ ఎందుకు ఉంటుంది..? కేవలం రాజకీయంగా ఒక మెట్టు ఎదగడానికి మాత్రమే ఇలా కౌన్సిలర్ పదవులను ఉపయోగించుకుంటారు. కానీ కౌన్సిలర్ పదవుల వెనుక అర్థం అది కాదు వారిలో ఉన్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా మున్సిపల్ చైర్మన్, లేదా కమిషనర్లకు తెలియజేసి సమస్య తీర్చేలా అందుబాటులో ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇంకా పెద్ద సమస్యలు అయితే నేరుగా తమ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవలసి ఉంటుంది. కానీ అసలు వార్డులోనే కనిపించని కౌన్సిలర్లు సమస్యలు ఎలా తీరుస్తారు..? గత ఎన్నికల్లో ఇలా వలస వార్డు సభ్యుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ఈసారి వలస పక్షులను రానివ్వమని, వచ్చిన ఓడించి తీరుతామని స్పష్టంగా చెబుతున్నారు. వారి ఆవేదనలో వాస్తవం ఉంది. కౌన్సిలర్ అంటే సెలబ్రిటీ కాదు.. నిరంతరం అందుబాటులో ఉండాలి.. అవసరమైన సేవలు అందించాలి. అందుకే ఆయా పార్టీల అగ్ర నాయకులు కూడా ఆలోచించి కౌన్సిలర్ టికెట్ల విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే ఈసారి వలస పక్షులకు ఓటమి తప్పేలా లేదు. తర్వాత మీ ఇష్టం. అదేవిధంగా వీళ్ళ వార్డుల్లో అవకాశాలు ఉన్న లేకపోయినా ఇతర వార్డులపై పడి తమ రాజకీయ దురుద్దేశాలను ప్రజల పైన ఆ ప్రాంత వాసుల పైన రుద్దడం సమంజసమేనా అని బేరీజు వేసుకుంటే వారికి అర్థమవుతుంది. వీళ్లేమైనా తీస్ మార్ ఖాన్లా అని ఆయా కాలనీలో నేటి యువత ప్రశ్నిస్తుంది. అసలు పోటీ చేసే వ్యక్తుల ఇండ్లు నివసించేది ఎక్కడో ఒక్కసారి పరిశీలించండి. వచ్చే ఎన్నికల్లో మీ స్థానికులకే అవకాశం ఇవ్వండి అంటున్నారు మేధావులు. కొందరు మా పూర్వీకులు ఇక్కడే పుట్టారని రంగంలోకి దిగుతుంటే.. మరికొందరు మా పాత ఇండ్లు ఇక్కడే ఉండేవని, ఇంకొందరు ఓట్లు ఒకచోట పెట్టుకొని నివసించేది మరోచోట ఉంటున్నారు. ఇలాంటి వారందరూ నాయకుల వద్ద ఊడిగం చేస్తూ ఎన్నికల్లో టికెట్లను పట్టేస్తున్నారు. కొందరైతే కుటుంబ సభ్యులకు కూడా ఎక్కడో ఒక చోట టికెట్ ఇప్పించి మరి గెలిపించుకుంటున్నారు. ఇలాంటి వారితో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. ఓటు మీ చేతిలోని ఆయుధమే కదా.. ఎన్నికల్లో వచ్చే ఇలాంటి ఆషాడభూతులను ఎన్నికల బూతుల్లో మట్టికరించండి..

---

# గాత్రమే గంధర్వమై.. గానమే ఆనందమై..














**● కళా సరస్వతి ముంగిట గీత మాలికలు..**

**● మురిపించి, మైమరిపించిన జూనియర్ ఘంటసాల బాలకామేశ్వరరావు.. ● శ్రీ సరస్వతి కళాపీఠం ఆధ్వర్యంలో కార్యక్రమం.. ● ఆద్యంతం ఆహ్లాదం పంచిన గాయనీ గాయకులు.. ● "ప్రికాస ఆడిటోరియం"లో అతిథుల అభినందనల వెల్లువ..**

**● రాజధాని వేదికగా సంగీత విభావరి**

గానం.. హృదయ ధ్యానంలా పని చేస్తుంది.. మధుర భావాలను మదిలో నింపుతుంది.. అందమైన జ్ఞాపకాలతో ఆడిస్తుంది.. ముచ్చటైన గీతాలతో మురిపిస్తుంది.. చల్లని వెన్నెలలో జోల పాట పాడుతుంది.. భక్తి పారవశ్యంతో పెను నిద్దుర వదిలిస్తుంది.. పాటకు ఉన్న ప్రత్యేకత ఇది.. మనసులో ఉన్న ఏ భావాన్ని అయినా అద్భుతంగా రాసిన కవులు మనకు ఉన్నారు.. వాటిని అత్యద్భుతంగా స్వరకల్పన చేసిన సంగీత సామ్రాట్ లు ఉన్నారు.. అత్యంత మధురంగా వాటిని ఆలపించి హృదయాన్ని దోచిన గాయకులు ఉన్నారు.. ఈ కళాకారుల సమిష్టి కృషిగా పురుడుపోసుకున్న సినీ పాట నేటికీ ప్రతి హృదయానికి బాటగా.. బాసటగా నిలుస్తుంది.. అలాంటి పాటలను వర్తమాన గాయకులు తమ గాత్రం ద్వారా మరోసారి పాడి శ్రోతలను మైమరిపించారు.. ఈ పాట విని మైమరిచిన శ్రోతలు అభినందన వర్షం కురిపించారు. హైదరాబాదులోని కూకట్ పల్లిలో గల "ప్రికాస ఆడిటోరియం" ఇందుకు వేదికగా మారింది. వర్తమాన కళాకారులను ప్రోత్సహించే హైదరాబాద్, విజయవాడలకు చెందిన శ్రీ సరస్వతి కళాపీఠం ఈ గానామృతాన్ని అందించింది. కార్యక్రమం వివరాల్లోకి వెళితే.. **పాటల పల్లకిలో..** అలనాటి మధురమైన ఆణిముత్యము లాంటి పాటలతో వేదిక మురిసింది.. వర్ధమాన గాయకుల గాన ప్రతిభతో వెన్నెల జల్లు కురిసింది. మది ఊయల లూగి.. అన్న పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముఖ్యంగా గాన గంధర్వుడు, ఘంటసాల మానస పుత్రుడుగా పేరుపొందిన జి. బాలకామేశ్వరరావు (జూనియర్ ఘంటసాల) పాడిన పాటలు ఎంతగానో అలరించాయి. సాక్షాత్తు ఘంటసాల వెంకటేశ్వరరావు వేదికనెక్కి పాడుతున్నట్లుగా అనిపించింది. అదేవిధంగా షాద్ నగర్ జర్నలిస్ట్, కళాకారుడు కెపి అనేక పాటలను పాడి అలరించారు. విశిష్ట అతిథులుగా జ్యోతిష్య విదుషీమణి ప్రసన్న, మహానటి సావిత్రి కళా పీఠం వ్యవస్థాపకులు డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి, ముఖ్య అతిథులుగా సీనియర్ అడ్వకేట్, విజయవాడ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మినేని భావనారాయణ, సినీ నటుడు టార్జాన్ లక్ష్మీనారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళా పీఠం వ్యవస్థాపకులు రోజా వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈల కోకిలగా మన్ననలు అందుకున్న రోజా మధిర, సుస్వర గాన సరస్వతి కొమ్మినేని రత్న కుమారి, మరో గాన సరస్వతి సినీ కథానాయకుడు నటభూషణ శోభన్ బాబు కోడలు రమణిహరి నిర్వహకులుగా వ్యవహరించారు. **పల్లవించవా నా గొంతులో..** పల్లవించవా నా గొంతులో.. పల్లవి కావా నా పాటలో.. అంటూ ఆనాటి మధుర గాయకులను తలుచుకుంటూ నేటి వర్ధమాన గాయకులు తమ పాటలతో పరవశాన్ని కలిగించారు. విన్నవారికి మరపురాని అనుభూతులను మిగిల్చారు. సంగీత విభాగాన్ని అద్భుతంగా నిర్వహించిన సుదర్శన్ ఆధ్వర్యంలో జూనియర్ ఘంటసాల బాలకామేశ్వరరావు, రోజా, రమణి, రత్న కుమారి జర్నలిస్ట్ కేపీలతో పాటు ప్రణయ్, సబిత, చిరంజీవి, రామకృష్ణ చారి, రిటైర్డ్ ఎస్ఐ లాలయ్య, భీం, తదితరులు తమ గానామృతాన్ని పంచిపెట్టారు. చక్కని భావాలతో, అర్థవంతమైన అర్థాలతో, చైతన్య పరిచే సందేశాలతో, హృదయాన్ని మీటే ప్రేమ భావంతో, చక్కిలిగింతలు పెట్టే సరసాలతో ..సరదాలతో సాగిన పాటలు తేనెల తేటలుగా అందరికీ రుచులు పంచాయి. అలనాటి పాటల ప్రాధాన్యతను మరోసారి పెంచాయి. ఈ సందర్భంగా కళాపీఠం నిర్వాహకులు గాయకులను, అతిథులను ఘనంగా సత్కరించారు. పంచామృతం లాంటి పాటలను అందించిన ప్రతి ఒక్కరిని అభినందించారు. బాలకామేశ్వరరావు పాడిన ప్రతి పాట చప్పట్లు కేరింతలు కొట్టించింది. **సాధన తోనే చక్కని పాట.. కొమ్మినేని భావనారాయణ, విజయవాడ సీనియర్ అడ్వకేట్**సాధన ద్వారానే చక్కని పాటలు ఆవిష్కరిస్తాయని సీనియర్ అడ్వకేట్, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొమ్మినేని భావనారాయణ అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ యూట్యూబ్ ద్వారా ఇప్పటికీ చాలామంది పాత పాటలను వీక్షిస్తూ మధురానందాన్ని పొందుతున్నారని గుర్తు చేశారు. అలనాటి పాటలను పాడి అలరించాలంటే కఠినమైన సాధన ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. తన శ్రీమతి రత్నకుమారి కూడా అద్భుతమైన పాటలను పాడే దిశగా నిరంతర సాధనతో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. **పాటకు ప్రాణం పోయాలి: బాల కామేశ్వరరావు, జూనియర్ ఘంటసాల** అలనాటి గాయకులు ఎన్నో మధురమైన పాటలను అద్భుతమైన రీతిలో పాడి అలరించారని, అలాంటి పాటలను చక్కగా పాడగలగాలంటే సాధన అవసరమని జూనియర్ ఘంటసాల బాల కామేశ్వరరావు అన్నారు. మంచి పాటలు ఎన్నో మన తెలుగు భాషలో ఉన్నాయని, వాటికి చెడ్డపేరు తేకుండా చూడాలని సూచించారు. వర్ధమాన గాయకులు ముందు ఆ పాటల మీద మక్కువ పెంచుకొని ఆసక్తిని ఏర్పరచుకోవాలన్నారు. పాటను ఇష్టంగా పాడినప్పుడే అది ఎదుటివారిని అలరిస్తుందని పేర్కొన్నారు. సంగీతం నేర్చుకోవడం ద్వారా పాటను తప్పులు లేకుండా పాడగలమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు.**ఎంతోమందికి అవకాశం.. : రోజా వేణుగోపాల్** సరస్వతి కళా పీఠాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మంది వర్ధమాన గాయకులకు తాము అవకాశం కల్పించగలిగామని రోజా వేణుగోపాల్ దంపతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పాడే అవకాశం కల్పించి మధురమైన పాటలను జనాల్లోకి తీసుకువెళ్లడం, గాయకులను కూడా భవిష్యత్తు వైపు నడిపించడం తమకు ఎంతగానో సంతృప్తినిస్తుందని అన్నారు. తమ వద్ద పాటలు పాడిన ఎంతోమంది ప్రొఫెషనల్ సింగర్లుగా మారారని తెలిపారు. ప్రతి ఒక్కరిలోని ప్రతిభను వెలికి తీసి మధురమైన గీతాల ద్వారా వారికి గుర్తింపు తేవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. బాలకామేశ్వరరావు లాంటి గొప్ప వ్యక్తులు ఈ కార్యక్రమానికి రావడం తమకు ఎంతో సంతోషం ఇచ్చిందని అన్నారు. **ఆనాటి ఆణిముత్యాలను మరవద్దు**



**మహానటి సావిత్రి కళా పీఠం వ్యవస్థాపకురాలు డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి** ఆనాడు సినీ పరిశ్రమలో ఎందరో మేధావులు కలమ్మ తల్లి ముద్దుబిడ్డలుగా ఎన్నో సంగీత సాహిత్య మధుర గొంతుకలను అద్భుతాలుగా ఆవిష్కరించారని అలాంటి ఆణిముత్యాలను వర్ధమాన గాయని గాయకులు ఎప్పటికీ మరువకూడదని వాటిని ప్రేక్షకులకు నిరంతరం అందిస్తూ ఉండాలని మహానటి సావిత్రి కళా పీఠం వ్యవస్థాపకురాలు డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి విజయలక్ష్మి సూచించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన విజయలక్ష్మి మాట్లాడుతూ.. శ్రీ కళాసరస్వతి పీఠం ద్వారా నూతన గాయనీ గాయకులకు అవకాశాలు కల్పిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినసొంపుగా గీతాలను అందిస్తున్నందుకు సంస్థ నిర్వాహకురాలు మధిర రోజా తదితరులను అభినందించారు. **మరపురాని జ్ఞాపకం..: జర్నలిస్ట్ కేపీ** తెలుగు పాటకు ప్రాణం పోసి, పాత పాటల సొగసులను నేటి తరాలకు పరిచయం చేసే ఒక చక్కని కార్యక్రమంలో భాగస్వామిని అయినందుకు ఎంతో సంతోషంగా ఉందని జర్నలిస్టు కేపీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా 11 పాటలు పాడే అవకాశం తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా ఇంకా పెరగాలని ఆయన ఆకాంక్షించారు. వర్ధమాన గాయకులను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్న సరస్వతి కళా పీఠం నిర్వాహకులను ఆయన అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి మంచి కార్యక్రమాలకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి ఆగస్ట్ 10:-**ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్టు 11 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు

## డా యు వి రత్నంకు సాహిత్య భూషణ్ అవార్డు ప్రదానం



**కరీంనగర్ ఆగస్ట్ 10:-**తెలుగు కళా రత్నాలు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా యు వి రత్నం కి కరీంనగర్ లో తెలుగు భాష వేడుకలు గిడుగు రామ మూర్తి పంతులు వేడుక ల్లో అంబేద్కర్ సాహితి సమితి ప్రెసిడెంట్ డా నేల పూడి రామ కృష్ణ తెలుగు సాహిత్య మునకు విదేశ కృషి చేసి నందుకు హై కోర్ట్ లాయర్ హరి ద్ర సింగ్ రైల్వే పోలీస్ అధి కారి జన్ పాల్ సింగ్ డా ధన రాశి ఉషా రాణి కవులు సాహితి వేత్తలు చేతులు మీదగా డా యు వి రత్నం సాహిత్య భూ షణ ఆవారునుప్ర దానం చేసి నారు సాహిత్య భూషణ ఆవార అందు కున్న డా రత్నం ని పలువురు అభినందులు తెల్పినారు


## మంగమూరి పోలయ్య యాదవ్ విగ్రహావిష్కరణ



**మార్కాపురం ఆగస్టు 10:-** భగవాన్ శ్రీ కృష్ణ అఖిలభారత యాదవ నిత్య అన్నదాన సత్ర ఉపాధ్యక్షులుగా పనిచేసిన స్వర్గీయ శ్రీ మంగమూరి పోలయ్య యాదవ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి యాదవ్ సత్ర బాధ్యులు పైల్వాన్ శ్రీనివాస్ యాదవ్ పి ఎల్ పి యాదవ్ గుమ్మ గంగరాజు యాదవ్ నాలి కొండయ్య యాదవ్ బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్ మెట్ల చెంచయ్య యాదవ్ తదితరులు... ఈ సందర్భంగా మంగమూరి పోలయ్య కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారి జ్ఞాపకార్థం ఒక మొక్కను కూడా తెలంగాణ అఖిల భారత యాదవ మహా సంఘం అధ్యక్షులు గుంటి శీను పైల్వాన్ నాటారు.. శ్రీశైలం యాదవ సత్రం నిర్వహణలో పోలయ్య గారు చూపినటువంటి చొరవను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని వారి ఆశయాలు కనుగుణంగా శ్రీశైలం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పి ఎల్ పి యాదవ్ పహిల్వాన్ శ్రీనివాస్ యాదవ్ గుమ్మ గంగరాజు యాదవ్ తెలిపారు..

## ఉచిత మెడికల్ క్యాంపు సూపర్ సక్సెస్

### - ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు ఆగస్టు 10:-** ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఈ మెడికల్ క్యాంపుకు వందల సంఖ్యలో ప్రజలు విచ్చేసి అనేక పరీక్షలు ఉచితంగా చేయించుకున్నారు అలాగే అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా అందించారు. ఈ క్యాంపులో ముఖ్యంగా వృద్ధులు గుండెకు సంభందించిన పరీక్షలు చేయించుకున్నారు. ఈ క్యాంపులో పలువురికి గుండెకు సంబంచిన వ్యాధి ఉందని తెలిసింది, దీని వలన వ్యాధిని ఆదిలోనే కనుక్కొని మందులు వాడితే వ్యాధులను త్వరగా నయం చేసుకునే అవకాశం ఉంటుందని తెలియచేసారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ ప్రజలకు ఇలా సేవ చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, ఇది అదృష్టంగా భావిస్తున్నాని తెలియచేసారు. ఈ శిబిరానికి విచ్చేసిన ప్రతి ఒక్కరితో మమేకమై దగ్గర ఉండి పరీక్షలు చేయించారు. రాబోవు రోజుల్లో నియోజకవర్గ స్థాయిలో మరిన్ని సేవ కార్యక్ర మాలతో ప్రజలకు దగ్గరవుతామని తెలియచేసారు. ఈ కార్యక్రమానికి సహకరించిన హెూలిస్టిక్ హాస్పిటల్స్ మరియు డాక్టర్స్ ని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. జాతీయ స్థాయిలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేది పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ నేనని అలాగే రాబోవు రోజుల్లో ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు ఇర్ఫాన్ బాషా.

## మారేడు లతా రెడ్డిని గెలిపించండి

### శింగణమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**పులివెందుల,ఆగస్టు 10:** పులివెందుల మండలంలోని అచ్చవెల్లి ఎస్సీ కాలనిలో పులివెందుల కూటమి జడ్పీటిసి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన శింగణమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , మారెడ్డి రాంరెడ్డి, మారెడ్డి జయ భరత్ రెడ్డి ,డోన్ టీడీపీ ఇంచార్జ్ సుబ్బారెడ్డి , ఈ సందర్భంగా ప్రచారంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు చంద్రబాబు నాయుడు కి ఈ పులివెందుల జడ్పిటిసి ఎన్నికల బహుమతి ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో న్యాయం చేస్తుందని ప్రాంతాలకు అతీతంగా మా ప్రభుత్వం ముందుకు వస్తున్నాయి కావున ఇప్పుడు జరుగుతున్న ఉప ఎన్నికలలో మా రెడ్డి లతా రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్ల కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగ్గురాయి గ్రేడుల్లో గందరగోళం

- ఈ పద్ధతి ఎప్పటినుండో జరుగుతూ ఉండేదని ఆరోపణలు
- ఇదేమి కొత్త పద్ధతి కాదంటూ పలువురు విమర్శలు
- కనిగిరి నిర్వహించి వేడులను సపరేట్ చేస్తాం... అంటున్న అధికారులు.





**ఓబులవారిపల్లి 10:** మంగంపేట ఏపీఎండిసి గని నుంచి బ్లాస్టింగ్ చేసి ఆ తరువాత గ్రేడులను అక్కడ జియాలజీ అధికారులు తనిఖీలు నిర్వహించి ఆ తర్వాత స్టాక్ పాయింట్ వేడిలో వద్ద. పెద్ద పెద్ద ట్రక్కులు ద్వారా పంపిణీ చేస్తూ ఉంటారు. అయితే శుక్రవారం మరియు శనివారాలలో గ్రేడుల్లో గందరగోళం నెలకొంది అని చెప్పవచ్చు ఏది ఏమైనా ముగ్గురాయి తీయండి గ్రేడుల్లో బి గ్రేడ్ ఖనిజం గ్రావిటీ బి గ్రేడ్గా ఉందని కొంతమంది అధికారులు పై అధికారులకు తెలియజేసినట్లు తెలుస్తోంది కానీ గ్రేడుల్లో అప్పుడప్పుడు కొన్ని రాళ్లు కలపడంతో అలా గ్రావిటీ బి గ్రేడ్ కు సంబంధించిన ఖనిజాలు వస్తూ ఉంటాయని కొందరు అంటున్నారు కాదు కాదు కొన్నేళ్లుగా ఈ తంతు కొందరు అధికారుల కన్ను సన్నల్లోనే జరుగుతూ ఉంటుంది అని విమర్శలు లేకపోలేదు ఏది ఏమైనా ఆది నుంచి గందరగోళం జరుగుతూనే ఉందని పలువురు యూనియన్ నాయకులు అధికారులు వాపోతున్నారు ఏది ఏమైనా కొంతమంది అధికారులు పరిరక్షణ పర్యవేక్షణ తనిఖీలలో లోపంచిందని . తెలుస్తోంది ఇప్పటికైనా గతంలో జరిగిన తప్పులు జరగకుండా ముగ్గురై పక్కదారి పట్టకుండా ముగ్గురే దొంగలను ఆటి కట్టించాలని పలువురు యూనియన్ నాయకులు అధికారులు ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా గతంలో కూడా కొంత మంది ఎక్స్పోర్టులకు ముగ్గురాయిని అప్పనంగా అప్పజెప్పుతో సీసీ కెమెరాలుకు కళ్ళుగప్పి ముగ్గురైన పక్కదారి పట్టించి ఓ ఎక్స్పోర్ట్ కంపెనీకి అధిక సంఖ్య లో వేల టన్నులు మెరుగైన ముగ్గురాయి ఖనిజాన్ని తరలించినట్లు విమర్శలు ఉన్నాయి ఈ వెరైటీస్ ఖనిజం గందరగోళంపై సిపిఓ గోపీనాథ్ రెడ్డిని వివరణ కోరగా. గని లోపల బ్లాస్టింగ్ చేసేటప్పుడు ఏ బి గ్రేడ్ ఖనిజాలు శబ్దాలకు ఒకసారిగా గ్రేడులు కలవడంతో ఒకటి లేక కొన్ని రాళ్లు బి గ్రేడ్ గ్రావిటీ వచ్చే రాళ్లు సివన్డిలో కనీసంలో కలిసి ఉండవచ్చునని ఆ రాయిఖనిజాన్ని తిరిగి తీసుకొచ్చి తనిఖీలు చేసి ఆ కనీసం నిష్పత్తులు ప్రకారం సీఎండి బి గ్రేడుల్లో కలుపుతామన్నారు

# విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

### వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు



**నంద్యాల ఆగస్ట్ 10:-**విద్యార్థుల హక్కులను హరించేలా పాఠ శాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంబడుచుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలో ఆదివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు .రఫీ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ నాయక్, ఐసా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి రాంబాబు, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్,నవీన్ మాట్లాడుతూ "విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల సమస్యలు బయటకు రానీయకుండా అనగదొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో తీసుకువచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహారం నాణ్యంగా ఉందా ప్రతి సబ్జెక్టులకు టీచర్లు ఉన్నారా వాష్రూమ్స్ టాయిలెట్స్ సరిగా ఉన్నాయా టీచర్స్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారా, కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు న్యాయమైన ఆహారం దొరుకుతా ఉందా,, ఇలాంటి అంశాల పైన విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలు సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తారు ఆ సమస్యలు తెలుసుకోకుండా ఉండడానికి ఈ జీవో తీసుకువచ్చి అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. విద్యార్థి సంఘాల నాయకుల పోరాట ఫలితంగా రాష్ట్రంలో నేడు చాలా ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ గురుకుల కేజీబీవీ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేశారంటే విద్యార్థి సంఘాల నాయకులు చేసిన పోరాటమే అని పేర్కొన్నారు. నేడు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న చాలామంది ప్రజాప్రతినిధులు గతంలో తమ బాల్యంలో విద్యార్థి నాయకులుగా పనిచేసే విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేసిన విషయాన్ని మీరు మర్చిపోయారా అని ప్రశ్నించారు.విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు మరియు బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని పేర్కొన్నారు.ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు.ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో ఎవరికోసం ఎవరి బాగో కోసం తీసుకువచ్చారు తెలపాలని డిమాండ్ చేశారు.. తక్షణమే రాష్ట్రప్రభుత్వం పునరాలోచించుకొని ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముస్లింల అభివృద్ధి సంక్షేమమే చంద్రబాబునాయుడి ధ్యేయం

### రాష్ట్ర హాజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష



**రాయచోటి ఆగస్టు 10:-** హజ్ యాత్రికులు పవిత్ర స్థలం మక్కాకు వెళ్తున్నారు కాబట్టి వారు సంతోషంగా ఉండాలన్నదే చంద్రబాబు నాయుడు ధ్యేయమని హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష పేర్కొన్నారు. ఆదివారం నాడు మంత్రి క్యాంపు కార్యాలయం నందు మంత్రి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషాతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో ముస్లింల అభివృద్ధి సంక్షేమం గురించి జగన్మోహన్ రెడ్డి పట్టించుకోలేదని ముస్లింల అభివృద్ధి సంక్షేమం కేవలం తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే జరిగిందని తెలిపారు హజ్ యాత్రి కులకు విజయవాడ ఎంబర్ కేషన్ నుండి వెళ్లే వారికి లక్ష రూపాయలు సబ్సిడీ ఇస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు ఇది చంద్రబాబు గారికి ఉన్న గొప్ప మనసు అని పేర్కొన్నారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి. మాట్లాడుతూ. తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కటే ముస్లింలకు షాది ఖానాలు ఈద్గాలకు ప్రహరీ గోడలు మరి స్మశాన వాటిక లకు ప్రహరీ గోడలు నిర్మించింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని తెలిపారు దుల్హన్ పథకం కింద అప్పట్లో 50 వేల రూపాయలు ఇమామ్ మోజోన్లకు వేతనాలు ఇచ్చింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అని చెప్పారు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలను పూర్తిగా విస్మరించిందని చెప్పారు రాయచోటి నియోజకవర్గం లో కూడా షాదీ ఖానాలు స్మశాన వాటిక ప్రహరీ గోడలు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు ఇచ్చింది కూడా ఒక తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే అని తెలిపారు..అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో ముస్లిం సహోదరులు హజ్ యాత్రకు వెళ్లాలంటే బొంబాయి కి వెళ్లి నానా ఇబ్బందులు పడి వ్యయ ప్రయాసలకు గురి అయ్యి చాలా కష్టపడే వారిని వారి యాత్ర సులభతరం చేసేందుకు అప్పట్లోనే గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ నాంపల్లి నందు 12 అంతస్తుల భవనం నిర్మించి మరియు హైదరాబాద్ నుండి నేరు గా జిద్దా వరకు విమాన సౌకర్యం కల్పించిన ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి దక్కుతుందని తెలిపారు అనంతరం రాష్ట్ర విభజన తర్వాత కూడా విజయవాడలో ఒకహజ్ హౌస్ మరియు కడపలో హజ్ హౌస్ నిర్మించింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అని తెలిపారు ఈ కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ అధ్యక్షులు ఫజిలే ఇలాహి మత పెద్దలు గౌస్ మౌళి సాబ్ జమాయిత్ ఉల్మాయేహింద్ రాయలసీమ సెక్రెటరీ ఇందాద్ మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు హసన్ భాష తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ ఖాదర్ మోహిదీన్ రాష్ట్ర లీగల్ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి యూసుఫ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మండి మహబూబ్ భాష తెలుగు యువత నాయకుడు తబ్రేజ్ . భాష తెలుగుదేశం పార్టీ నాయకులు షాహుల్ రోఫా హైదర్ .రఫీ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**




**రాయచోటి, ఆగస్టు 10:-** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 11న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టరేట్లో స్వీకరించే అర్జీలను త్వరగా పరిష్కరించేందుకు రామసముద్రం, కురబలకోట, రాయచోటి, మండలాల తాసిల్దార్లు... రాయచోటిలో జరగనున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తాం

**- ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక సిఐ: కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్**



**పులివెందుల ఆగస్టు 10:-** ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తామని, పది పోలింగ్ కేంద్రంలో ఒక సీఐ అధికారిని నియమించడం జరిగిందని, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా భద్రతా చర్యలు చేపట్టామని కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక డీఎస్పీ కార్యాలయం నందు మీడియాతో ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ ఉపఎన్నిక సంబంధించి 12 వ తేదీన జరిగే పోలింగ్ కు భద్రతా ఏర్పాట్లు చేశామ న్నారు. మొత్తం ఆరు గ్రామ పంచాయతీలకు సంబంధించి 9 ప్రదేశాల్లో 17 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొత్తం కేంద్రాలను మూడు రూట్లగా కేటాయించామనీ ప్రతి రూటుకు ఒక్కొక్క డీఎస్పీ అధికారి పర్యవేక్షిస్తారు అని అలాగే ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సిఐ అధికారితో పాటు 700 మంది సిబ్బందిని విధులు నిర్వర్తిస్తున్నారని ఆయన తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద అసాంఘిక కార్య కలపాలకు దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ప్రతి ఓటరు ప్రశాంత వాతావరణంలో వారి ఓటును వినియోగించుకునేలా పరుస్థితులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు డప్పులు టీషర్ట్స్ అందచేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు

**కేసముద్రం ఆగస్టు 10:** కేసముద్రం మున్సిపా లిటీ పరిధిలో కేసముద్రం స్టేషన్ లోబోనాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కేసముద్రం కు చెందిన డప్పు కళాకారులకు , కావాల్సిన డబ్బులు టీషర్ట్స్ వారికి పంపించరు ,కాగా ఈ కార్యక్రమం కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, రావుల మురళి సార్ చేతుల మీదు గా పంపిణి చేశారు.

# యువత క్రీడల్లోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలి

**● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**




**శేరిలింగంపల్లి ఆగస్టు 10:-** వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశీరెడ్డి ఆధ్వర్యంలో జయనగర్ కాలనీ లోని ఆమీ స్పోర్ట్స్ అరేణ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న ఎన్ వి ఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆటలు ఆడటం వలన శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారని, ఆటల్లో గెలవటం కంటే గెలుపు కోసం చేసే ప్రయత్నం గొప్పదనీ, క్రీడల్లో పరాజయం ఉండచ్చు కానీ క్రీడాస్ఫూర్తిలో ఉండదన్నారు, యువత క్రీడలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు,యువత ఈ పోటీ ప్రపంచం లో అన్ని రంగాల్లో పోటీ పడాలనీ, ఓడిపోతామని భయపడి ఆపకుండా ప్రయత్నం చేస్తూనే ఉండాలన్నారు. యువతకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్న వంశీరెడ్డి కి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్లు శ్రీహరి యాదవ్, గోపాల్ రావు, నర్సింగ్ యాదవ్ ,నరసింహ చారి, భాస్కర్ గౌడ్, వీరు యాదవ్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు రేపన్ రాజు , వేణు నాగేందర్ రెడ్డి, లక్ష్మణ్ ,విష్ణు, ఆంజనేయులు యాదవ్, భాస్కర్ గౌడ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# దాడులు చేసిన వారు యదేక్షగా తిరుగుతున్న అరెస్టు చేయలేదు

**- మాపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు: ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**



**పులివెందుల ఆగస్టు 10:-** జడ్పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి నాయకులు మాపై దాడులు చేసి మా పైనే కేసులు పెడుతున్నారని, ప్రజాబలం లేకే టిడిపి అరాచకాలు దౌర్జన్యాలు చేస్తున్నాయని, దాడులు చేసిన వారు యదేక్షగా తిరుగుతున్న అరెస్టు చేయలేదని, మాపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా టిడిపి నాయకులు ప్రత్యేక అల్లరి మూకలను ఏర్పాటు చేసి దాడులు చేసిందని వారిపై కేసులు ఉన్నా పోలీసులు మాత్రం అరెస్టు చేయలేదన్నారు. వైసీపీ నాయకులపై ఎస్సీ, ఎస్టీ , హత్యాయత్నం వంటి కేసులు పెట్టి ముఖ్య నాయకులను అరెస్ట్ చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేసి ఉంటే అరాచకాలు ఎందుకు చేయాలని ప్రశ్నించారు. అరటి స్టోరేజ్ యూనిట్ ను వినియోగంలోనికి తేలేకపోయారన్నారు అంతేకాకుండా మెడికల్ కాలేజీ సీట్లు వస్తే వద్దని వెనక్కి పంపింది కూటమి ప్రభుత్వము కాదని ఆయన ప్రశ్నించారు. ప్రశాంతంగా, పచ్చగా ఉండే పులివెందులలో అరాచకాలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అధికార యంత్రాంగం చూడాలన్నారు. ఇవన్నీ ప్రజలు గమనించి అభివృద్ధి చేసిన వారికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# జగన్ పాలనలో దళితుల, గిరిజనుల పైన పెరిగిన దాడులు

**● పులివెందుల పులకేశి సతీశ్ రెడ్డి , మడకశిర ఎమ్మెల్యే ఏం ఎస్ రాజు**

**పులివెందుల ఆగస్టు 10:-** వైసీపీ అధికారం కోల్పోయినా అహంకార చర్యలు మానుకోలే దు అని,వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే దళితులపైన, గిరిజనుపైన దాడులు హత్యలు పెరిగాయి అని పులివెందుల పులకేశి సతీశ్ రెడ్డి అని సతీష్ రెడ్డిని చంపాల్సిన అవసరం వైసీపీకి తప్ప టిడిపికి లేదు అని మడకశిర ఎమ్మెల్యే ఏం ఎస్ రాజు అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి నివాసంలో ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో అనిల్ రెడ్డి,దినేష్ రెడ్డి అనే కరుణాకర్ రెడ్డి అనుచరులు పవన్ అనే దళితున్ని కిడ్నాప్ చేసి బంధించి, హింసించి, వీడియో చిత్రీకరించి తండ్రికి పంపలేదా అని జగన్ అధికారంలో ఉండగా వైకాపా ఎమ్మెల్సీ డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేసు పార్సిల్ చేశారనీ,పిర్యాదు ఇస్తే రెండో కొడుకును కూడా చంపుతామ ని బెదిరించారనీ అన్నారు.దళితులను ఓటు బ్యాంక్ గా చెప్పుకునే జగన్ వారిపైనే దాడులు చేశారన్నారు.పులివెందులలో నాగమణి అనే దళిత మహిళలను అత్యాచారం చేసి హత్య చేస్తే పరామర్శించేందు కు వచ్చిన తనపై కేసులు పెట్టారన్నారు.మృతి చెందిన దళిత కుటుంబాన్ని పిలిపించి అనుకూలంగా చెప్పించుకున్న సందర్భం ఇంకా మర్చిపోలేద న్నారు.ఈ రాష్ట్రంలో దళితు లు దళిత సమాజం జగన్మో హన్ రెడ్డి నిజస్వరూపం తెలుసుకోవాలన్నారు.జగన్మోహన్ రెడ్డిని శాశ్వతంగా అధికారానికి పదవికి దూరం చేస్తే ఈ రాష్ట్రం ప్రశాంతంగా ఉంటుందన్నారు.బీటెక్ రవి కి, లోకేష్ బాబుకు నీలాంటి పిచ్చికుక్కల గురించి, పులివెందుల పులికేసి గురించి ఆలోచించా ల్సిన అవసరం లేదన్నారు.



# శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్లో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం





**కూకట్పల్లి ఆగస్టు 10:-** శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్ కే.పీ.హెచ్.బి లో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్కూలు ఆచార్యులు మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ళు ,అక్కాతమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగకు ఎంతో విశిష్టత ఉందని అన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ రాఖీ పండుగను జరుపుకుంటారు . సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా, తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రాఖీ ద్వారా తెలియజేస్తారని ఆచార్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇ.నాగేశ్వర్ రావు సమితి కోశాధికారి, బి.వి.ఆర్.మూర్తి జాయింట్ సెక్రటరీ , సి.రఘువీర్ రావు కమిటీ సభ్యులు ఓబయ్య ఆర్ఎస్ఎస్ కార్యకర్త , యం. రమేష్ ప్రధానాచార్యులు , ఆచార్యులు, విద్యార్థులు మొదలైనవారు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



**రాయచోటి ఆగష్టు 10:-** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ అరవింద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో మెయిన్ రాజు స్కూల్ నందు 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది, అందులో 25 మందికి శస్త్ర చికిత్స అందిస్తున్నారు, రాయచోటి మీదుగా ఈ మధ్యాహ్నం బయలుదేరి సోమవారం మధ్యాహ్నం కి శస్త్ర చికిత్సను గావించి తదుపరి వారికి అవసరమైనటువంటి అద్దాలను అందించి తర్వాత తిరిగి వారిని రాయచోటికి చేర్చడం జరుగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పి.శ్యామ్ తెలియజేశారు. అనంతరం రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ మాట్లాడుతూ అందత్వ నివారణ అర్థం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఏర్పడిందని అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, గతంలో కూడా ఎన్నో శస్త్ర చికిత్సలు నిర్వహించారని తెలియజేశారుఈ కార్యక్రమానికి ఉదయం అల్పాహారము మరియు మధ్యాహ్నం భోజనాన్ని అధ్యక్షుడు లయన్ పి శ్యామ్ గారి దాతృత్వం తో అందించారని ఉపాధ్యక్షుడు లయన్ వి.హరీష్ చంద్ర తెలియజేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి ఎస్ హరినాథ్ రెడ్డి కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,కోశాధికారి లయన్ కె మనోహర్ రాజు,లయన్ షంషిర్ వలి,లయన్ శ్రీనివాసులు,లయన్ శ్రీనివాసులు రెడ్డి అలాగే ఎస్వి కంటి ఆసుపత్రి డాక్టర్లు ప్రవళిక ,శ్రీలలిత, కౌన్సిలర్ జనని,వాలంటీర్ శ్రీకాంత్ రెడ్డి,క్యాంపు ఇంచార్జీ దిలీప్ పాల్గొనడం జరిగింది

# దౌర్జన్యాలకు అరాచాకాలకు పెట్టింది పేరు వైకాపా...

**ఎన్నికలు బాయ్ కాట్ చేసేందుకు సాకులు వెతుకు తున్న వైకాపా**

**స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ రద్దుకు వైకాపా విశ్వ ప్రయత్నం**

**వైసిపి దగ్గర నోట్లు గుంజండి సైకిల్‌కి ఓటెయ్యండి**

**ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**



**పులివెందుల ఆగస్టు 10:-** దౌర్జన్యాలకు అరాచకాలకు పేరు పెట్టిందే వైయస్ కుటుంబం దే అని , ఉప ఎన్నికలను బాయ్ కట్ చేసేందుకే వైకాపా సాకులు వెతుకుతోందని, జగన్ నోట నో నిజం అదే జగనిజమని , స్వతంత్ర అభ్యర్థి భరత్ నామినేషన్ రద్దు చేయడానికి వైకాపా విశ్వ ప్రయత్నాలు చేస్తోందని జమ్మలమడుగు బీజేపీ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయం నందు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశమైన మాట్లాడుతూఎపి లో జగన్ 10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని నిండా ముంచారు అని చంద్రబాబు నాయుడు మళ్లీ రాష్ట్రాన్ని ఆదాయపు రాష్ట్రంగా మారుస్తున్నారన్నారు. గతంలో పులివెందులలో జరిగిన ఎన్నికల్లో నామినేషన్ వేసే పరిస్థితి లేదని దౌర్జన్యాలు చేస్తూ అరాచకాలు చేసి ప్రత్యర్థి లేకుండా ఏకగ్రీవం చేసుకున్నారని రౌడీయిజం దౌర్జన్యం అది వైకాపాకే ఉందన్నారు. టిడిపికి కేవలం అభివృద్ధి ఒక్కటే మంత్రంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ ప్రాంతంలో పాడా పేరుతో సొమ్మునంతటిని జేబులో నింపుకోవడానికి సరిపోయిందని చీని, అరటి చివరకు చికెన్ లో కూడా కమిషన్లు తీసుకుంటూ ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజలు కూడా వైసీపీ దగ్గర నోట్లు గుంజి టీడీపీకి ఓటే య్యాలని పిలుపునిచ్చారు.ఎన్నికలను ఏదో ఒక సాకు చూపి బాయ్ కాట్ చేయడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నది అన్నారు. దొంగ పింఛన్లు ఇచ్చి వారికి వచ్చే ఏడాది సొమ్మును జేబులోవేసుకుంటున్నారన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం ఆర్ తుమ్మలపల్లి లో స్మశాన వాటికన్ ఏర్పాటు చేస్తామన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు దౌర్జన్యాలు అరాచకాలు చేసే ప్రభుత్వం కాదు కేవలం అభివృద్ధి చేసి అభివృద్ధి మంత్రంతో ముందుకెళ్తామన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని మేము రిగ్గింగ్ చేసుకోలేకపోయామని టీడీపీ పై వైసీపీ నేతలు రకరకాల ఆరోపణలు చేస్తున్నారన్నారు.2021లో పులివెందుల లో నామినేషన్ వేసే పరిస్థితి లేదనీ 2024 లో తెదేపా ఓటు బ్యాంకు ను 20 శాతానికి తెచ్చామని ప్రస్తుతం 52 శాతానికి తీసుకెళ్తామని 2029 నాటికి డిపాజిట్ లేకుండా చేస్తామన్నారు. సతీష్ రెడ్డికి కూటమి పార్టీలతో ప్రాణాపాయం లేదని కేవలం వైఎస్ కుటుంబంతోనే ఉందన్నారు. పులివెందుల ఒంటిమిట్ట రెండు స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేస్తుందని సూపర్ సిక్స్ పథకాలే విజయ్ తీరాలకు చేరుస్తాయన్నారు. ప్రజలంతా ఆలోచించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మంత్రి సవిత, భాజపా నాయకులు శశిభూషణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్‌కు సర్వ సిద్ధం

**● పారదర్శకంగా జడ్పీటిసి ఉప ఎన్నికలు ● ఈనెల 12న జరగనున్న జడ్పీటిసి ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప ఆగస్టు 10 :-** జిల్లాలో ఈ నెల 12 న జరగనున్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికల పోలింగ్ పక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని వీసీ హాల్లో పులివెందుల ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పులివెందుల ఒంటిమిట్ట ఉప ఎన్నికలను పకడ్బందీగా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 12న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.. ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి మొదటి విడత రాండమైజేషన్ పూర్తి చేసి రెండు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సంబంధించిన మెటీరియల్స్ పోలింగ్ కేంద్రాలను పంపించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10 ఆదివారం సాయంత్రం వరకు ఉప ఎన్నికల క్యాంపెయిన్ సమయం ముగుస్తుందని అభ్యర్థులు, పార్టీలు, ప్రతినిధులు, ఎటువంటి ప్రచారం నిర్వహించడం నిషేధమన్నారు. అలాగే స్థానికేతరులు క్యాంపియన్ లో పాల్గొన్నవారు ఆయా ప్రాంతాల నుంచి బయటికి వెళ్లాలన్నారు. లేనిపక్షంలో మోడల్ కూడా కండక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఓటర్లకు పులివెందుల 95% ఒంటిమిట్టలో 96% పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలినవి ఆదివారం సాయంత్రం లోపల అందజేస్తామన్నారు. గతంలో ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పులివెందులలో 15 క్రిటికల్ పోలీస్ స్టేషన్లను ఒంటిమిట్టలో 10 క్రిటికల్ పోలీస్ స్టేషన్లను గుర్తించడం జరిగిందన్నారు అక్కడ సిసి కెమెరాల పర్యవేక్షణ, వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ లేని పోలింగ్ స్టేషన్లో వద్ద మైక్రోఅబ్జర్వను నియమించామని తెలిపారు. అలాగే ఉప ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్లో వద్ద త్రాగునీరు మెడికల్ ఎమర్జెన్సీ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామపంచాయతీలు వద్ద పరిధిలో లేని పోలింగ్ స్టేషన్లు పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ సిస్టం సంబంధించి ఆర్టీసీ ఆటోలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. అలాంటి పోలింగ్ బూతుల వద్ద నలుగురు సిబ్బందితో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ నాడు పవర్, క్యూలైన్ మేనేజ్మెంట్ వంటివి పూర్తి స్థాయిలో సిద్ధం చేశామన్నారు ఈనెల 11వ తేదీన ఉదయం పులివెందుల ఒంటిమిట్టకు పోలింగ్ మెటీరియల్ ను అందజేయడం జరుగుతుందన్నారు. హింసాత్మక ఘటనలకు తావు లేకుండా కట్టుతిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలింగ్ తేదీ నాడు ఐదు గంటల వరకు క్యూలో నిలబడిన వారందరికీ ఓటు వేయడానికి అనుమతి ఉంటుందన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పోలింగ్ లో పాల్గొని తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూములకు తరలించడం జరుగుతుందన్నారు ఈనెల 14వ తేదీన స్థానిక మూలాన ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ నందు కౌంటింగ్ ప్రక్రియ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... జడ్పీటిసి ఉపఎన్నికలకు సంబంధించి గత పది రోజులుగా కసరత్తులు ప్రారంభించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా సమస్యాత్మక ప్రాంతాలలో ఆర్మూర్ స్పోర్ట్స్ నియమించడం జరిగిందన్నారు రూట్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసుకొని స్టాటిస్టికల్ సర్వే లైన్స్ తో కట్టుదిట్టమైన పటిస్తా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు జిల్లాలోని మొత్తం 13 చెక్ పోస్ట్ ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పులివెందుల ఒంటిమిట్ట నియోజకవర్గ పరిధిలోని ఎంట్రీ పాయింట్లు వద్ద కట్టుదిడ్డమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. క్యాంపెయిన్ పూర్తయిన తర్వాత స్థానికేతరులు ఎవరు ఆయా ప్రాంతాలను వీడి వెళ్లాలన్నారు హోటల్స్ లాడ్జిలు కళ్యాణ మండపాలు అన్నిటిని పరిశీలిస్తున్నామని తెలిపారు. ట్రబుల్ షూటర్స్, బాంబు మేకర్, రౌడీషీటర్స్ నేర చరిత్ర కలిగిన వారందరి బైండోవర్ చేశామన్నారు. ఎన్నికలకు సమస్యలు సృష్టిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు పోలింగ్ స్టేషన్లో వద్ద వంద మీటర్ల పరిధిలో ఏపీఎస్పీ బెటాలియన్ తో సెక్యూరి, వీడియో కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. చదురుమదురు సంఘటనలు జరగకుండా వజ్రా వెహికల్స్, మొబైల్ కెమెరా వెహికల్స్, నేత్ర వంటి అత్యాధునిక వ్యవస్థలతో గస్తీ కాస్తున్నామన్నారు. అలాగే పులివెందుల ఒంటిమిట్ట ప్రాంతాలలో రెండు డ్రోన్లతో గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రిటికల్ సమస్యాత్మక ప్రాంతాలలో అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు గ్రామాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి మూడు గ్రామాలను పరిధిలో పోలీస్ ఇన్స్పెక్టర్ పదిమంది కానిస్టేబుల్ తో భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఎప్పటికప్పుడు పరిస్థితితులను అంచనా వేస్తూ రాత్రి సమయాల్లో కూడా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు,తదితరులు పాల్గొన్నారు.

# నీట్ జాతీయ స్థాయి పరీక్షలో 17వ ర్యాంక్ సాధించిన గంగిపల్లి మారా మహేష్...

**- ర్యాంకర్ మహేష్ కు రూ. 5.22 లక్షల సాయం**

**- బ్యాంక్ డిపాజిట్ సర్టిఫికెట్ అందజేత**

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...**





**మానకొండూర్, ఆగస్టు 10 :** విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో నీట్ లో జాతీయస్థాయిలో 17వ ర్యాంకు సాధించిన గంగిపల్లి గ్రామానికి చెందిన మార మహేశ్ అనే విద్యార్థికి విరాళాల ద్వారా సేకరించిన 5.22 లక్షల రూపాయల డిపాజిట్ సర్టిఫికేట్ ను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ర్యాంకర్ మహేశ్ కు అందించిన కార్యక్రమంలో సతీమణి డాక్టర్ అనూరాధ తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే విద్యలో రాణిస్తారని, తద్వారా జీవితంలో ఉన్నతమైన జీవితం గడుపుతారన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు మాత్రమే ర్యాంకులు సాధిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదని, ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా పని చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదవే విద్యార్థులు కూడా జాతీయ స్థాయిల్లో రాణిస్తున్నారని, నీట్ లో జాతీయ స్థాయిలో 17వ ర్యాంకు సాధించిన మార మహేశ్ ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే పేరెన్నికగన్న తమిళనాడులోని తిరుచాపల్లి కళాశాలలో ఆర్కెటెక్ విభాగంలో చేరబోతున్న మహేష్ ను ఎమ్మెల్యే అభినందించారు. చదువుల్లో రాణిస్తున్న పేద విద్యార్థులకు చేయూతనివ్వాల్సిన అవసరం మనందరిపైన ఉందన్నారు. విద్యార్థుల చదవుకు పేదరికం అడ్డు కాకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. మహేష్ కు ఆర్థిక సహాయమందించిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. మహేష్ కూడా చదువుల్లో మరింత రాణించాలని, భవిష్యత్తుల్లో ఇతరకు సాయపడే విధంగా ఎదగాలని, అందరికీ ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆకాంక్షించారు.ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, కళాశాల్లోనే చదివిలో నీట్ లో జాతీయ స్థాయి ర్యాంకు సాధించడం మామూలు విషయం కాదని, అది మానకొండూర్ నియోజకవర్గానికే కాకుండా మన జిల్లాకు గర్వకారణమన్నారు. మహేశ్ ను చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. **ఎమ్మెల్యే సతీమణి విరాళం** మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి డాక్టర్ అనూరాధ లక్షా 50 వేల రూపాయల విరాళం అందించారు.1987 మెడిసిన్ బ్యాచ్మెట్ల తో కలిసి సేకరించిన ఈ మొత్తాన్ని కూడా మహేష్ కు అందించిన 5.22 లక్ష రూపాయల్లోనే కలిపి డిపాజిట్ చేయడం జరిగింది. దీంతో మహేష్ ఐదేళ్ల కోర్సు కు సంబంధించిన చెల్లించాల్సిన పూర్తిస్థాయిలో ఫీజులు మొత్తాలు సమకూరినట్టయింది. ఫీజులకు పోగా మిగిలిన డబ్బును మహేష్ తన వ్యక్తిగత అవసరాలకు వాడుకోవాలని నిర్దేశించారు.**ఎమ్మెల్యే దంపతులకు సన్మానం** పేద విద్యార్థి మహేష్ భారీ స్థాయిలో విరాళం సేకరించేందుకు దోహదపడిన మానకొండూర్ ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ లకు యూటీఎఫ్ జిల్లాశాఖ అధ్యక్షుడు ముల్కల కుమార్ శాలువాతో సత్కారించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గంగిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, పార్టీ నాయకులు రామిడి తిరుమల్ రెడ్డి,వాల అంజుత్ రావు, ముక్కెర సతీష్ కుమార్, డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, కనకం లక్ష్మణ్, ముల్కల కుమార్, గొల్లెన కొమురయ్య, బండి మల్లేషం, బైరం సంతోష్, చెప్యాల శ్రీనివాస్, బుర్ర చంద్రాకర్ ఉన్నారు.

# బీహార్‌లో తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి.

**● బిజెపి సంఘంగా మారిపోయిన కేంద్ర ఎలక్షన్ కమిషన్. ● బిజెపిని గెలిపించడం కోసం బీహార్లో 60 లక్షల ఓట్లను తొలగించిన కేంద్రఎన్నికల కమిషన్. ● సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు. ● సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన.**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు **10 :** మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజా హక్కులను కూని చేస్తుందని, త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని తెలిసినా బిజెపి మోడీకి అక్కడ అధికారాన్ని నిలుపుకోవడం కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ మీద ఒత్తిడి తెచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగ ఉన్న ప్రజల ఓట్లను సుమారు 60 లక్షలు తొలగించడం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు అన్నారు. ఈరోజు సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీహార్ లో మత ప్రాతిపాదకన ఓట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ సుందరయ్య భవన్ నుండి న్యూ బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ అధికారం తప్ప ప్రజాస్వామ్యం అంటే బిజెపికి నచ్చడం లేదన్నారు.ఎన్ని అడ్డదారులైన తొక్కి అధికారంలోకి రావాలనే ప్రయత్నాలు తప్ప ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాలనే చిత్తశుద్ధి బీజేపీ కి లేదని విమర్శించారు. ఇప్పటికే మహారాష్ట్ర, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో అడ్డదారుల్లో అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు. స్వతంత్రంగా పని చేయాల్సి కేంద్ర ఎన్నికల కమిషన్ బిజెపి అనుబంధ సంఘంగా మారిపోయిందని విమర్శించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తే మను స్మృతిని రాజ్యాంగంగా భావిస్తున్న బిజెపి ఓటు హక్కును రద్దు చేస్తుందన్నారు.ఇదే వైఖరి కొనసాగుతే భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లోనైనా ఇలాంటి నీచమైన పనులు చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు.

## టిడిపి జడ్పీటిసి గెలుపు ఖాయం: టిడిపి నాయకులు



**కడప ఆగస్టు 10 :-** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని ఒంటిమిట్ట మండలం జడ్పీటీసీ ఉపఎన్నిక సందర్భంగా కూటమి అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి గెలుపు కోసంరాష్ట్ర మైనార్టీ మంత్రివర్యులు ఎన్ ఎం డి .ఫారుక్ తోచిలకలూరిపేట శాసనసభ్యులుపత్తిపాటి పుల్లారావు తోతెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులువి ఎస్ .అమీర్ బాబు కడప జిల్లా అర్బన్ కూడా చైర్మన్ ముక్క రూపనంద రెడ్డి తో ఎన్నారై వేమన సతీష్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్పోర్ట్స్ అథారిటీ చైర్మన్...రవి నాయుడు గారితో... కలిసి ఒంటిమిట్టలో ఇంటింటి ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కరపత్రాలను పంచుతూ, తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థిని గెలిపించాలని చెప్పి మరీ మరీ మరీ ప్రజలందరినీ కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి...

**రామన్నపేట ఆగస్టు 10 :** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని జెపి గార్డెన్స్ నందు జరిగిన ఔరవాని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సిలివేరు పరమేశ్ బావమరిది వివాహ వేడుకకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశంఇంద్రపాలనగరం గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాసు విక్రమ్ సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్ టిఆర్ఎస్వి నాయకులు జెట్టి శివప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అనుబంధం అనురాగం ఆప్యాయత ఆత్మవిశ్వాసం కలగలిగిన బంధమే రక్షాబంధన్

**మళ్లీ తండ్రి ప్రేమను దోచుకున్న కన్న కూతురు రిత్విక**

**కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి మల్లేష్: రక్షాబంధన్ శుభాకాంక్షలు**

**కొందుర్గు, ఆగస్టు 10 :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల్ టేకులపల్లి గ్రామ కుటుంబ సభ్యులు కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి మల్లేష్ భార్య మంత్రి మాధవి కురుమ మంత్రి రిత్విక కూతురు రక్షాబంధన్ సందర్భంగా చిన్నారి అమ్మ నాన్న కుటుంబ సభ్యులు అనురాగాలు పంచారు రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆత్మవిశ్వాసం అనురాగం అనుబంధం ఆప్యాయత కలగలిపిన బంధమే రక్షాబంధనం. బంధాలు బంధుత్వలే ముఖ్యమన్నారు మా కూతురు కంటే మాకు ఏది ఎక్కువ కాదని కోరారు.

## పలు కుటుంభాలను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి ఆగస్టు 10 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలో పర్యటించి ఇటీవల మరణించిన పొలెపాక కొండల్ కుమారుడు కుటుం భాన్ని, ఇటీవల మరణించిన యాట శంకరయ్య కుటుంభాన్ని, పబ్బు అండాలు కుటుంభాన్ని, పోలేపాక నర్సమ్మ కుటుంభాన్ని, రచ్చ శ్రీను కుటుంభాన్ని, ఎగే నవీన్, బత్తిని స్వామి గౌడ్ కుటుం బాలను పరామర్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.వీరివెంటా కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అక్కంపల్లి నుండి వలిగొండకు వచ్చే మూలమలుపులో ప్రమాద కర గుంత

**వలిగొండ ఆగస్టు 10 :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అక్కంపల్లి గ్రామ స్టేజీ నుండి వలిగొండకు వచ్చే మూలమలుపులో పెద్ద ప్రమాదకరమైన గుంత. వర్షాల వల్ల భారీ వాహనాల వల్ల గుంత ఏర్పడ్డాది. అది తక్షణమే ఆర్ అండ్ బి అధికారులుగాని, భువనగిరి ఎమ్మెల్యే అధికారులను ఆదేశించి ఆ రోడ్డుకు మరమత్తులు చేయించాలని వాహనాదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలియని వాళ్లు వాహనాలు చూడకుండా వెళ్ళినచో ఆ ప్రమాదకరమైన గుంతలో పడితే ప్రాణాలకే ప్రమాదమని వాహనాదారులు బైకులు నడిపే వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు.



## అన్నా చెల్లెల అనుబంధం కలకాలం ఉండాలి: జూలూరి కావ్య శ్రీ



**అంబర్ పేట, ఆగస్టు 10 :** అన్నా చెల్లెల అనుబంధం కలకాలం ఉండాలని నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష అనే విధంగా రాఖీ పండుగను జరుపుకుంటున్నామని జూలూరి కావ్య శ్రీ అన్నారు. ఈ సందర్భంగా పోలోజు వరుణ్ కు రక్షాబంధన్ చేస్తున్న జూలూరు కావ్య శ్రీ, అక్కినపల్లి నైనా శ్రీ, పోలోజు వకులేశ్వరి ఒకరికి ఒకరు తోడుగా కలకాలం ఉండాలని ఈ సందర్భంగా అన్నారు.

## ఘనంగా జరుపుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..









**కరీంనగర్ టౌన్ ఆగస్టు 10 :** కరీంనగర్ జిల్లాలోని న్యూ పీకాక్ రెస్టారెంట్ లో ఆదివారం రోజున సమైక్య త హై స్కూల్ 2008 -2009 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది, విద్యార్థులు 16 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకు న్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను తలచుకొని భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సదర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తిరంగయాత్రను విజయవంతం చేయండి

**- బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్**



**చిట్యాల, ఆగస్టు 10 :** చిట్యాల మండల కేంద్రంలో 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా యాత్ర సోమవారం నిర్వహించడం జరుగుతుందని బిజెపి చిట్యాల మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ అన్నారు ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల ప్రాణత్యాగ ఫలితంగా వచ్చినటువంటి స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని కావున దేశంలో ఉన్న ప్రతి ఒక్క భారతీయుడు స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని మరణించి నటువంటి మహాను భావులను ఆదర్శంగా తీసుకొని మనం మన దేశాన్ని ఐకమత్యంగా అభివృద్ధి చేసుకోవాలని చిన్ననాటి నుండే దేశం ధర్మం దేశభక్తి అలవర్చుకోవాలి అని అన్నారు.

# ఎంఐఎంను గెలిపిస్తే పేద విద్యార్థుల కోసం ఓవైసీ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ తీసుకొస్తాం...






- **దారుసలాం బ్యాంక్ ను, మౌలాన ఆజాద్ యూనివర్సిటీ బ్రాంచ్, హెల్త్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం**
- **ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**
- **ఎంఐఎంలో చేరిన ముకరం పుర, కశ్మీర్ గడ్డ యువకులు, డివిజన్ పెద్దలు...**

**కరీంనగర్, ఆగస్టు 10 :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే.. పేద విద్యార్థుల కోసం కరీంనగర్ పట్టణంలో ఓవైసీ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కార్పొరేట్ స్థాయి స్కూల్ ను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నగరంలోని మొకరంపురలో 59, 60 డివిజన్ల బాధ్యులు అఖీల్ ఫిరోజ్, ఇబ్రహీం బియాబాని ఆధ్వర్యంలో జరిగిన రెండు డివిజన్ల స్థాయి విస్తృతస్థాయి సమావేశం గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఎంఐఎం పార్టీలో ముఖరంపుర, కాశ్మీర్ గడ్డ మైసమ్మ చెట్టు ప్రాంతముకు సంబంధించిన యువకులు, డివిజన్ పెద్దలు భారీగా ఎంఐఎం పార్టీలో చేరారు. ఎమ్మెయ్యంలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి గులాం అహ్మద్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ నిలబెట్టిన అన్ని స్థానాల్లోనూ ఎంఐఎం ను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ తరహా అభివృద్ధి చేయడంలో భాగంగా ఎంఐఎం పార్టీ కరీంనగర్ లో అత్యధిక స్థానాల్లో గెలిస్తే నగరంలో పేద ప్రజల సౌకర్యార్థం దారు సలాం బ్యాంకును ఏర్పాటు చేస్తామని పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయి స్కూల్ ను నెలకొల్పుతామని చెప్పారు మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ బ్రాంచ్ ను కాకతీయ యూనివర్సిటీకి అనుసంధానం చేసి, యూనివర్సిటీ ప్రాంగణంలో విధంగా కృషి చేస్తామని, నగరంలో ప్రతి డివిజన్లో హెల్త్ సబ్ సెంటర్ లను ఏర్పాటు చేస్తామని విన్నవించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గడచిన 9,సంవత్సరాలలో పెండింగులో ఉన్న పనులన్నీ తమ అధినేత ఒవైసి దృష్టికి తీసుకెళ్లి పనులన్నీ పూర్తి చేయిస్తామన్నారు. నగర ముస్లింల సౌలభ్యం కోసం ఈద్గా కోసం 25 ఎకరాల భూమిని సాధిస్తామన్నారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా ఉన్న కరీంనగర్ పట్టణంలో మినీ హజ్ హౌస్ నిర్మాణంతోపాటు ఉర్దూ లైబ్రరీ, ఇస్లామిక్ స్టడీ సర్కిల్, మైనారిటీ స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయిస్తామన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో ఎంఐఎం పార్టీని నగరంలో విస్తృత స్థాయిలో సుమారు 40డివిజన్లలో బలోపేతం చేశామన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎంఐఎం పార్టీ సిద్ధమేనని, ఎంఐఎం పార్టీ ప్రతి రోజు 24ఐ7 ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలు చెప్పుకునేందుకు హైదరాబాద్ తరహా కరీంనగర్ లో దారుసలాంను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, కార్యదర్శి ఖమరొద్దీన్, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం బియాబాని, మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అలిబాబా, అజర్ దబీర్, నాయకులు ఖాజా మజహరోద్దీన్, అబ్దుల్లా అసిమ్, అన్నేమల్ల సురేశ్, వాజిద్ అలీఖాన్, సీనియర్ సిటీజన్స్ అధ్యక్షుడు నసిమోద్దీన్, ఎక్బాల్, అమాన్ అబ్బాస్, పాల్గొన్నారు.

# గురువుల సంక్షేమమే 'గురుదక్షిణ' లక్ష్యం

- **విజయ్ కుమార్ నారమల్ల గురుదక్షిణ అధ్యక్షుడు...**
- **గురువుల కోసమే గురుదక్షిణ**
- **మీ సమస్యలను ప్రశ్నిస్తాం**
- **అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం**
- **మి కోసమే మేము**
- **త్వరలో ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్‌లలో గురుదక్షిణ కార్యాలయాలు**

**మంచిర్యాల, ఆగస్టు 10 :**గురువుల సంరక్షణ కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేయబడిన సంస్థ "గురుదక్షిణ". ఈ సంస్థ గురువుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా పోరాడాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. గురుదక్షిణ అధ్యక్షుడు నారమల్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక కష్టాలను పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల శ్రమ దోపిడీ, తక్కువ వేతనాలు, ఎక్కువ పని గంటలు వంటి సమస్యలు సర్వసాధారణంగా మారాయి. కొంతమంది యాజమాన్యాలు ఉపాధ్యాయులను కనీస వేతనాలు కూడా ఇవ్వకుండా, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీనికితోడు, కొన్నిచోట్ల యాజమాన్యాలు, తోటి ఉద్యోగుల నుండి మహిళా ఉపాధ్యాయులకు లైంగిక వేధింపులు కూడా ఎదురవుతున్నాయని గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి తాము షీ టీమ్స్‌తో కలిసి పనిచేస్తామని ఆమె హామీ ఇచ్చారు. గురుదక్షిణ కమిటీకి వచ్చే ఫిర్యాదుల వివరాలను గోప్యంగా ఉంచి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని విజయ్ కుమార్ నారమల్ల తెలిపారు. విద్యాసంస్థల యాజమాన్యాలు స్పందించని పక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. గురువులు ఆత్మగౌరవాన్ని చంపుకుని దిక్కులేని స్థితిలో ఉద్యోగాలు చేయాల్సిన అవసరం లేదని, వారి సమస్యలను పరిష్కరించడానికి గురుదక్షిణ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. త్వరలో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో గురుదక్షిణ కార్యాలయాలు ఏర్పాటు చేసి, మరింత విస్తృతంగా పనిచేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువుల సంక్షేమం, భద్రత, వారి హక్కుల పరిరక్షణే గురుదక్షిణ ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



# ఆక్యుప్రెషర్‌లో సింగిల్ పాయింట్‌తో చికిత్స

**డాక్టర్ బసవరాజుతో మూడు రోజుల శిక్షణ తరగతులు**

**హైదరాబాద్, ఆగస్టు 10 :**బసవ అక్యూ అకాడమీ, వంశీ హెూలీస్టిక్ గోల్డెన్ ఫ్యూచర్స్ గ్లోబల్ సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ట్రెడిషన్ ఎనర్జీ మెడిసిన్ శిక్షణ తరగతులను హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా.బసవరాజ్ శిక్షణను ఇస్తూ మనలో ప్రతి ఒక్కరిలోనూ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే అంతర్గత శక్తి ఉందని ఈ శక్తిని ప్రేరేపిస్తూ మందుల అవసరం లేకుండా శరీరంలో అనారోగ్యాన్ని స్వయంగా నయం చేసుకునే మార్గాలను అవగాహన కల్పించేందుకు ట్రెడిషనల్ ఎనర్జీ మెడిసిన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆగస్టు 1 నుండి 4 వరకు నిర్వహించిన ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి దాదాపు 100 మందికి పైగా ఆరోగ్య ప్రియులు హెూలిస్టిక్ థెరపీ నేర్చుకోవడం జరిగిందని బసవరాజ్ ఆధ్వర్యంలో నాడీశ్వర డగ్నోసిస్, రంగుల వైద్యం, బయో ఎనర్జీ టెక్నిక్, ఆహార జీవనశైలి



మార్గదర్శకాలను తెలిపారని అదేవిధంగా చెడు శక్తుల నివారణ, శరీర మనసు సంతులనం, ఆత్మీయ శుభ్రత అన్నిటిని సమగ్రంగా శిక్షణలో అందించారు. ఇలాంటి శిక్షణ తరగతులను నిర్వహించడంలో నిర్వాహకుడు వంశీకృష్ణ అన్నివేళలా ముందు ఉంటారని కొత్త తరహా వైద్య పద్ధతులను తెలుగు రాష్ట్రాలతో పాటు



దేశవ్యాప్తంగా శిక్షణా తరగతులను వంశీ హెూలీ స్టిక్స్ అందిస్తుందని పూర్తి సమాచారం కోసం సంప్రదించాల్సిన నంబర్ 9542702549, 7801027649

# సీఎం చంద్రబాబుని చూసి జగన్ అండ్ కో బుద్ధి తెచ్చుకోవాలి: ఎంపీ కలిశెట్టి

**విజయనగరం, ఆగస్టు 10:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. (ఆదివారం) విజయనగరంలో ఎంపీ కలిశెట్టి, మంత్రి కొండపల్లి పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేతలందరూ జగన్‌కి జ్ఞానోదయం చేయాలని హితవు పలికారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు. సీఎం చంద్రబాబునాయుడుని చూసి జగన్ అండ్ కో బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. పరిశ్రమల స్థాపన కోసం చంద్రబాబు పాటుపడుతుంటే, పారిశ్రామిక వేత్తలు ఆంధ్రప్రదేశ్‌కు రావొద్దని జగన్ ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పనిచేస్తామంటే టీడీపీ నేతలు ఎప్పుడూ అడ్డుకోలేదని.. అయినా జగన్ ఏమీ చేయలేక పోయారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. బొత్స సత్యనారాయణపై మంత్రి కొండపల్లి ఫైర్మంత్రిగా పనిచేసిన




బొత్స సత్యనారాయణ తన కుటుంబం ఎదుగుదలకే పాటుపడ్డారు తప్పా సొంత జిల్లాకు ఒరిగిందేమీ లేదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విమర్శించారు. వైసీపీ హయాంలో తాను ఏం చేస్తున్నది కూడా చెప్పుకోలేని దీనస్థితిలో బొత్స సత్యనారాయణ కాలం గడిపారని ఆక్షేపించారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడిపై వైసీపీ నేతలు నిందలు వేశారని మండిపడ్డారు మంత్రి కొండపల్లి శ్రీనివాస్. ఈ ఆరోపణలపై తనపై విచారణ జరిపించాలని అయ్యన్నపాత్రుడు గవర్నర్‌ని కోరారని గుర్తుచేశారు. విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి చేసిన అవినీతి, ఉత్తరాంధ్రాకు చేసిన అన్యాయంపై బొత్స సత్యనారాయణ విచారణ కోరగలరా అని ప్రశ్నించారు. ఎన్నికల ముం దు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ఘనత ప్రభుత్వానిదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డిపై చర్యలకు రంగం సిద్ధం




**తిరుమల, ఆగస్ట్ 10:** తిరుమల అంటేనే పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రం. ఈ క్షేత్రంలో.. అది కూడా ఆ దేవదేవుడు శ్రీవెంకటేశ్వర స్వామి వారు కొలువైన ఆనంద నిలయం వెలుపల రాజకీయాలు, రీల్స్ వంటివి చేయవద్దంటూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఇప్పటికే కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు అతిక్రమిస్తే చర్యలు తప్పవంటూ టీటీడీ క్లియర్‌కట్‌గా హెచ్చరించింది. అయితే ఈ ఆదేశాలను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సొంత మేనమామ, ఆ పార్టీ నేత రవీంద్రనాథ్ రెడ్డి అతిక్రమించారు. ఆదివారం ఉదయం శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల పలు రాజకీయ ఆరోపణలు చేశారు. ఆయన చేసిన రాజకీయ ఆరోపణల వీడియోలు.. మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయినాయి. దీంతో తిరుమలలో ఆయన ఇలా చేయడం ఏమిటంటూ రవీంద్రనాథ్ రెడ్డి వ్యవహార శైలిని పలువురు ప్రశ్నించారు. అలాగే ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు సైతం టీటీడీ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇదే అంశాన్ని టీటీడీ విజిలెన్స్ విభాగం పరిశీలిస్తుంది. తిరుమలలో శ్రీవారి ఆలయ పవిత్రతను దృష్టిలో ఉంచుకుని.. ఎవరు ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు కానీ.. రీల్స్ కానీ చేయవద్దంటూ ఇటీవల టీటీడీ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అలాంటి వేళ.. మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి.. టీటీడీ నిర్ణయాన్ని అతిక్రమించారని విజిలెన్స్ విభాగంగా నిర్ణయించింది. ఆ క్రమంలో ఆయనపై చర్యలు తీసుకునే దిశగా విజిలెన్స్ విభాగం అడుగులు వేస్తోంది.

# మనమిత్రలో మరిన్ని సేవలు

**చిత్తూరు కలెక్టరేట్, :** ప్రభుత్వ సేవలకోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా వాటిని ఇంటినుంచే పొందేందుకు రాష్ట్రప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకొచ్చింది. మనమిత్ర పేరిట అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఎక్కడినుంచైనా సేవలు పొందేందుకు, ఫిర్యాదులు చేసేందుకు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ పౌరసేవలు అందిస్తున్న ప్రభుత్వం వాటిని 700కు పెంచాలని నిర్ణయించింది. ఈనెల 15వ తేదీనుంచి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ సేవలను అందించేలా చర్యలు చేపట్టారు. ఈ ఏడాది జనవరిలో 26 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 161 సేవలతో 'మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్' ప్రారంభం కాగా, సేవలను క్రమంగా పెంచారు. ప్రస్తుతం 500 సేవల దాకా అందుతున్నాయి. వీటిని 15వ తేది నుంచి 700దాకా పెంచాలని ప్రభుత్వం వేస్తున్న ప్రభుత్వం 'మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్' పేరుతో పౌరసేవలు సెల్‌ఫోన్ ద్వారా అందుబా టులోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఇందులో విద్యార్థులకు పరీక్షల హాల్ టికెట్లు, రేషన్ కార్డుల సేవలు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ స్టేటస్‌లు తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. తెలుగు, ఆంగ్ల భాషల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. పౌరులు ఒక్క క్లిక్‌తో




లైసెన్సులు, పన్నులు, బిల్లులు చెల్లించవచ్చు. ఆలయాల దర్శనాల బుకింగు, పరీక్షల ఫలితాలు ఇంటివద్దనుంచే తెలుసుకునే అవకాశం కల్పించారు. అన్ని శాఖల డేటాను ఆర్టీజీఎస్‌ఈ ప్రభుత్వం అనుసందానం చేసింది. ప్రతిఒక్కరి వ్యక్తిగత సమాచారం ప్రభుత్వం వద్ద ఉంది. దీనిని శాఖలవారీగా మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్‌కు అనుసంధానం చేశారు. క్యూఆర్ కోడ్‌తో ధ్రువపత్రాలు, ఇతర పౌరసేవలు పొందవచ్చు. భవిష్యత్తులో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నకిలీ, అసలు గుర్తించే సౌలభ్యం అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ వాట్సాప్ నెంటరు. 9552300009ను మనమిత్ర పేరిట మీ ఫోన్‌లో నమోదుచేసుకోవాలి. ఆ నెంబరుకు హాయ్ అని సందేశం పంపాలి. వెంటనే ఏపీ ప్రభుత్వ లోగోతో ఒక సందేశం వస్తుంది. తద్వారా మీకు కావాల్సిన సేవను ఎంపిక చేసుకోవాలి. వెంటనే మీకు వాట్సాప్ ఏఐ ఆధారిత చాట్ బాక్స్‌లో లభ్యమయ్యే అన్ని ప్రభుత్వ సేవల జాబితా కనిపిస్తుంది. అందులో మీకు కావాల్సిన సేవను ఎంపిక చేసుకోవచ్చు. వాయిస్ కమాండ్‌ను కూడా ఉపయోగించుకోవచ్చు. మీరు కోరుకున్న సేవకు సంబంధించి చాట్ బాక్స్ మరికొన్ని అదనపు వివరాలు అడగవచ్చు. మీ ఆధార్ నెంబర్, మొబైల్ నెంబరు, లేదా సర్వీస్ రిక్వెస్ట్ ఐడీకలెక్టరేట్లో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ బోర్డు లాంటివి, మీరిచ్చిన కావాల్సిన సేవను వివరాలను ఒక్కసారి తనిఖీ చేసి, తర్వాత అందులో సిస్టమ్ మీకు రియల్ టైం అప్‌డేట్స్ ద్వారా ఒక కన్ఫర్మేషన్ సందేశం పంపుతుంది. చెల్లింపులకోసం భద్రతతో కూడిన ఒక పేమెంట్ లింకును కూడా పంపుతుంది. మీరు జరిపిన లావాదేవీలకు సంబంధించి డిజిటల్ కాపీ లేదా రసీదును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. చాట్‌బాక్స్‌లో ధ్రువీకరణ పత్రాలు, రశీదులు లేదా అక్నాలెడ్జ్‌మెంట్ రూపొందించి మీకు అందిస్తుంది.

# ఆ ఘనత మా ప్రభుత్వానిదే అనిత ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**అనకాపల్లి జిల్లా, ఆగస్టు 10 :** రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వ ం గ ల పూ డి అనిత ఉద్ఘాటించారు. (ఆదివారం) అనకాపల్లి జిల్లాలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత పర్యటించారు. తాండవ రిజర్వాయర్ ప్రాజెక్ట్ ఆయకట్టు నీటిని విడుదల చేశారు. నీటిని విడుదల చేసి, జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు తాండవ ఆయకట్టుపై ఎంతోమంది రైతులు ఆధారపడ్డారని చెప్పుకొచ్చారు. తాండవ రిజర్వాయర్ నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని వ్యాఖ్యానించారు. గత జగన్ ప్రభుత్వంలో తాండవ రిజర్వాయర్‌ను పట్టించుకోలేదని విమర్శించారు. కనీసం గేట్ల మరమ్మతులు కూడా చేయలేదని ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో ఈ రిజర్వాయర్ గేట్ల మరమ్మతులు చేయించారని తెలిపారు వంగలపూడి అనిత .ఈ రిజర్వాయర్ ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీటిని ఇస్తున్నామని ఉద్ఘాటించారు. తుని, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల రైతులు ఈ రిజర్వాయర్‌పై ఆధారపడ్డారని వెల్లడించారు. తమ ప్రభుత్వంలో పంటలకు గిట్టుబాట ధర కల్పిస్తున్నామని నొక్కిచెప్పారు. బుడమేరు గట్టులు మరమ్మతులు చేయకపోవడంతోనే వరదలు వచ్చాయని వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# అడవి తల్లి బాటపై ప్రత్యేక ఫోకస్ అధికారులకు పవన్ కళ్యాణ్ సూచనలు


**అమరావతి:** రాష్ట్ర పంచాయతీరాజ్ అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో 'అడవి తల్లి బాట' పేరిట చేపట్టిన నూతన రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆయన సూచించారు. పనులు పూర్తయితే 625 గిరిజన ఆవాసాలకు మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పాటవుతుందని తెలిపారు. డోలీరహిత గిరిజన ఆవాసాలే లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రోడ్ల నిర్మాణంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. రెండు వారాలకు ఒకసారి శాఖాపరంగా సమీక్షించి నిర్మాణ పురోగతిపై నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, డోలీరహిత గిరిజన ఆవాసాలు ఉండాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని స్పష్టం చేశారు. అధికారులందరి.. సమీష్ట కృషితోనే ఇది సాధ్యపడుతుందని చెప్పుకొచ్చారు. అడవి తల్లి బాటపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పీఎం జన్‌మన్ పథకం



ద్వారా రూ.555.6 కోట్లు నిధులు కేటాయించి సహకారం అందించిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. అదే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించుకొంటున్నట్లు వివరించారు. ఇన్ని అవకాశాలు ఉన్నందున అడవి తల్లి బాట పనుల విషయంలో అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు. స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారి రోడ్డు సౌకర్యం పొందే ఆవాసాలు కూడా ఈ పథకంలో ఉన్నాయని గుర్తుచేశారు. కాబట్టి గిరిజన ప్రాంతాల్లో చేపట్టిన పనుల గురించి స్థానికులకు కూడా తెలియజేయడం ఎంతో అవసరని అభిప్రాయపడ్డారు. డోలీరహిత ఆవాసాలు ఉండాలనే సంకల్పంతో చేపట్టిన విషయాన్ని చెప్పాలని పేర్కొన్నారు. తద్వారా వారి సహకారం, ప్రోత్సాహం కూడా లభిస్తుందని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

# పవన్‌ను బంధించింది ఎవరు

- తిరుపతి నుంచి చిత్తూరుకు ఎలా వెళ్లాడు?
-' వైసీపీ దాడి ఘటనపై కొనసాగుతున్న దర్యాప్తు




**తిరుపతి(నేరవిభాగం),:** వైసీపీ నేతల చేతిలో దారుణ హింసకు గురైన పవన్ కుమార్‌ను చిత్తూరులో బంధించింది ఎవరు? అతని వాయిస్ రికార్డు చేసి వీడియోలు విడుదల చేసిందెవరు? తిరుపతిలో దాడికి గురైన పవన్ చిత్తూరుకు ఎలా వెళ్లాడు? రౌడీ మూకలకు భయపడి తలదాచుకున్నాడా? లేకుంటే ఎవరైనా బలవంతంగా తీసుకెళ్లి బంధిం చారా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ వ్యవహారంలో తిరుపతికి చెందిన వైసీపీ కీలక నేతల ప్రమేయంపైనా ఆరా తీస్తున్నారు. గొడవకు కారణాలపై ఆరాతిరుపతిలోని ఒక హోటల్‌లో రిసెప్షనిస్టుగా పనిచేస్తున్న పవన్ కుమార్‌కు, వైసీపీ నేతలకు మధ్య గొడవకు గల కారణాలపైనా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. కేవలం డబ్బు వ్యవహారమేనా లేదా పాత కక్షలు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీస్తున్నారు. దర్యాప్తు వేగవంతంఈ ఘటనను ప్రభుత్వ పెద్దలు సీరియస్‌గా తీసుకోవడంతో జిల్లా పోలీసులు దర్యాప్తులో వేగం పెంచారు. అదనపు ఎస్పీ నేతృత్వంలో డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది టీమ్‌లుగా విడిపోయి దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి, బైక్ రెంటల్ అధినేత జగదీశ్వరరెడ్డిలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. పోలీసుల అదుపులో ఉన్న మరో నిందితుడు దినేష్‌ను విచారిస్తున్నారు. మరికొందరు అనుమానితుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నారు.

# మాపై దాడులు చేసి, మాపైనే కేసులు పెడతారా పులివెందుల ఘటనపై డీజీపీకి వైసీపీ నాయకుల ఫిర్యాదు

**పులివెందుల :** జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా వైసీపీ పార్టీ కార్యకర్తలు, నాయకులను భయభ్రాంతులకు గురిచేసే కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత మేరుగు నాగార్జున ఆరోపించారు. ప్రజాస్వామ్యం కాపాడుతుందనే నమ్మకంతోనే వైసీపీ ఎన్నికలకు వెళ్తుందని.. కానీ మాపై దాడులు చేసి.. మాపైనే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది న్యాయమా? ధర్మమా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై డీజీపీ కార్యాలయంలో వైసీపీ ప్రతినిధి బృందం ఆదివారం నాడు వినతి పత్రం సమర్పించింది. అధికార టీడీపీ పార్టీకి తొత్తులుగా మారి పోలీసులే చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని.. దీనిపై తక్షణమే స్పందించాలని వైసీపీ ప్రతినిధి బృందం ఆ లేఖలో కోరింది. దేశంలో ఎక్కడా చూడని విధంగా రాష్ట్రంలో పోలీసులు ఇంతగా అధికార పార్టీకి లొంగిపోయి, చట్టాలనే అపహాస్యం చేసేలా వ్యవహరిస్తున్న తీరుపై డీజీపీ స్పందించి, ప్రజాస్వామ్య రక్షణకు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డీజీపీ కార్యాలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మేరుగు నాగార్జున మాట్లాడుతూ.. ఈ నెల 5వ



తేదీన ఎన్నికల ప్రచారం ముగించుకుని వస్తున్న ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్‌తో పాటు పలువురు నాయకులపై కర్రలు, ఇనుపరాడ్లు, రాళ్లతో పది వాహనాల్లో వచ్చిన టీడీపీ అరాచక శక్తులు దాడులకు పాల్పడ్డాయని ఆరోపించారు. ఈ దాడిపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీ వద్దకు వెళ్తే ఆయన కూడా పట్టించుకోలేదని అన్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులే టీడీపీ వారికి అండగా నిలబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని పోలీసు వ్యవస్థే నీరుగారుస్తోందని ఆరోపించారు. పోలీసు యంత్రంగాన్ని చేతుల్లో పెట్టుకుని అధికార టీడీపీ చేస్తున్న అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని మేరుగు నాగార్జున విమర్శించారు. ఇటువంటి దారుణ పరిస్థితుల్లోనూ వైసీపీ శ్రేణులు ఎక్కడా భయపడకుండా ముందుకు సాగుతుంటే.. దాన్ని కూడా సహించలేక ఎవరైతే మాపై దాడులు చేశారో.. వారి నుంచే ఫిర్యాదులు తీసుకుని.. బాధితులైన వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్లతో కేసులు నమోదు చేయడం ఈ ప్రభుత్వ అరాచకానికి, పోలీసు వ్యవస్థ దిగజారుడుతనానికి పరాకాష్టగా కనిపిస్తోందని విమర్శించారు. ఇంత అమానుషంగా చంద్రబాబు పాలన సాగుతుందని మండిపడ్డారు. దీనికి చంద్రబాబు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.

# మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్




**కడప:** గత కొంతకాలంగా జిల్లా పోలీసులుకు నిద్రలేకుండా చేసిన మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ నాగ దస్తగిరి రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. నాగ దస్తగిరితో పాటు మరో ఐదుగురు స్మగ్లర్లను మైదుకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అరెస్ట్ వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలో ఆరు మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ అశోక్ కుమార్ వివరించారు. వారి నుంచి ఒక టన్ను ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు, ఒక బైక్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ అరెస్టులో.. మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ ఇరగంరెడ్డి నాగదస్తగిరి రెడ్డి పట్టుబడినట్లు తెలిపారు. నాగదస్తగిరిపై ఇప్పటికే 86 ఎర్రచందనం కేసులు, 34 చోరీ కేసులు, 3 పీడీ యాక్టు కేసులు ఉన్నాయని తెలిపారు. అతని భార్య లాలుబీని కూడా వారం క్రితం పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ అశోక్ వెల్లడించారు. నాగదస్తగిరిని అరెస్ట్ చేసిన మైదుకూరు పోలీసులను ఎస్పీ అభినందించారు

# పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక 550 మందిపై బైండోవర్ కేసులు

**పులివెందుల :** జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో పులివెందులలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పులివెందుల నియోజకవర్గంలో ఐదు పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటన్నింటినీ సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ఇక ఒంటిమిట్టలో 17 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. అందులో 4 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకంగా ఉన్నాయని పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో జడ్పీటీసీ ఎన్నికల కోసం పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు పులివెందులలో 550 మందిపై బైండోవర్ కేసులు నమోదయ్యాయి. పులివెందుల, ఒంటిమిట్టలో ఉప ఎన్నిక నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. రెండు ప్రాంతాల్లో 1100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పులివెందులలో ఇప్పటికే 550 మందిపై బైండోవర్ కేసులు పెట్టామని తెలిపారు. నిర్బంధం చేస్తామని పేర్కొన్నారు. మీడియాపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచుతామని చెప్పారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ సందర్భంగా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. ఇవాళ సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో.. 5 గంటల తర్వాత నుంచి స్థానికేతరులు గ్రామాల్లో ఉండటానికి వీల్లేదని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎక్కడా ఎటువంటి అల్లర్లు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తామని వెల్లడించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రత్యక్షం ప్రజల పక్షం

సోమవారం,
11 ఆగస్టు 2025



# స్ట్రేలియా సిరీస్ తర్వాత రోహిత్, కోహ్లీ మరో షాకింగ్ డెసిషన్



టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ మరో షాకింగ్ డెసిషన్ తీసుకోబోతున్నారా? ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత తమ నిర్ణయాన్ని వెల్లడించనున్నారా? అవుననే అంటున్నాయి బీసీసీఐ వర్గాలు. గతేడాది టీ-20 ప్రపంచకప్ తర్వాత ఇద్దరూ ఒకేసారి అంతర్జాతీయ టీ-20లకు వీడ్కోలు పలికారు. ఇక, ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత ఇద్దరూ ఒకేసారి టెస్ట్ ఫార్మాట్ నుంచి వైదొలిగారు. ప్రస్తుతం వీరిద్దరూ వన్డేల్లో మాత్రం టీమిండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.వైట్ బాల్ క్రికెట్‌లో గొప్ప ఆటగాళ్లుగా పేరు తెచ్చుకున్న కోహ్లీ, రోహిత్ త్వరలోనే వన్డే క్రికెట్ నుంచి కూడా వైదొలగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో ఆస్ట్రేలియాలో టీమిండియా వన్డే సిరీస్ ఆడబోతోంది. ఆ సిరీస్ తర్వాత రోహిత్, కోహ్లీ ఒకేసారి వన్డేలకు కూడా రిటైర్మెంట్ ప్రకటించవచ్చని తెలుస్తోంది. నిజానికి వీరిద్దరూ 2027 వన్డే ప్రపంచకప్ వరకు కొనసాగాలని భావిస్తున్నట్టు ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే ఆ ప్రపంచకప్ ఆడాలంటే బీసీసీఐ నిబంధనల ప్రకారం వీరిద్దరూ ఈ ఏడాది డసె బర్‌లో జరిగే దేశీయ వన్డే సిరీస్ అయిన విజయ్ హజారే ట్రోఫీ ఆడవలసి ఉంటుంది ఈ నేపథ్యంలో విజయ్ హజారే ట్రోఫీ కీలకం కాబోతోంది. ఈ ట్రోఫీలో ఆడితేనే రోహిత్, కోహ్లీ పేర్లను ప్రపంచకప్ కోసం పరిశీలిస్తారు. ఆ ట్రోఫీలో మెరుగ్గా రాణించిన యువ ఆటగాళ్ల వైపే సెలెక్టర్లు మొగ్గుచూపుతారనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశంతో వీరిద్దరూ ఆస్ట్రేలియాలోనే తమ రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఊహాగానాలు వినబడుతున్నాయి. ఆస్ట్రేలియాలో ఈ ఏడాది అక్టోబర్‌లో జరిగే వన్డే సిరీస్ ముగిసిన తర్వాత 2027 ప్రపంచకప్ లోపు టీమిండియా మరో ఆరు వన్డే సిరీస్‌లు ఆడబోతోంది.

# త్వరలో పబ్లిక్ ఇష్యూకి ఎస్‌బీఐ ఎంఎఫ్ జనరల్ ఇన్సూరెన్స్

**ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి**




**హైదరాబాద్ :** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ).. తన రెండు అనుబంధ సంస్థలను స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ చేసేందుకు సిద్ధమవుతోంది. బ్యాంక్ అనుబంధ సంస్థలైన ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ సంస్థలను పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కి తీసుకువచ్చే విషయాలను పరిశీలిస్తున్నట్లు ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి వెల్లడించారు. శనివారం నాడిక్కడ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్.. ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ శాఖలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఈ రెండు అనుబంధ సంస్థలను మార్కెట్లో లిస్టింగ్ చేసే విషయాన్ని చురుగ్గా పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. అయితే ఎప్పటిలోగా వీటిని లిస్ట్ చేయాలనే దానిపై ఇంకా ఒక నిర్ణయం తీసుకోలేదన్నారు. ఎస్‌బీఐ కింద మొత్తం 18 నాన్ బ్యాంకింగ్ అనుబంధ సంస్థలున్నాయని, వీటిల్లో జీవిత బీమా, బీమాయేతర, మ్యూచువల్ ఫండ్స్ వంటి సంస్థలు ప్రపంచ స్థాయి ఆర్థిక సర్వీసులు అందిస్తున్నాయని తెలిపారు. ఈ అనుబంధ సంస్థల్లో ఎస్‌బీఐ రూ.6,500 కోట్లు పెట్టుబడిగా పెడితే ప్రస్తుతం వీటి విలువ రూ.4 లక్షల కోట్లకు చేరుకుందని శెట్టి వివరించారు. సుంకాల ప్రభావం పరిమితమే..అమెరికా గరిష్ఠ సుంకాల ప్రభావం భారత్‌పై అంతగా ఉండదని ఎస్‌బీఐ చైర్మన్ శెట్టి తెలిపారు. భారత్ నుంచి అమెరికా సహా వివిధ దేశాలకు పెద్దఎత్తున ఎగుమతులు జరుగుతున్నాయని, దీంతో సుంకాల ప్రభావం తక్కువగా ఉంటుందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. రసాయనాలు, టెక్స్‌టైల్స్, వజ్రాభరణాలు, ఆక్వా రంగంపై మాత్రమే ఈ సుంకాల ప్రభావం అధికంగా ఉండనుందని, అయితే ఈ రంగాలకు ఎస్‌బీఐ ఇచ్చిన రుణాలు కూడా చాలా పరిమిత స్థాయి లోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఈ రంగాలకు ప్రభుత్వం ఉపశమనం కల్పిం చాలని నిర్ణయిస్తే అప్పటి పరిస్థితుల ఆధారంగా తాము ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించారు.హెల్త్ ఇన్సూరెన్స్ కోసం ప్రత్యేక శాఖలుఎస్‌బీఐ జనరల్ ఇన్సూ రెన్స్ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో హెల్త్ ఇన్సూరెన్స్ కోసం ప్రత్యేక శాఖలను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రా ల్లోని ప్రధాన పట్టణాల్లో మొత్తం 30 ప్రత్యేక శాఖలను ప్రారంభించినట్లు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝా వెల్లడించారు. అందరికీ ఆరోగ్య బీమా అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. భవిష్యత్‌లో వీటిని దేశవ్యాప్తంగా విస్తరించ ున్నట్లు ఆయన చెప్పారు. సంస్థకు చెందిన అన్ని రకాల బీమా ఉత్పత్తులు ఈ శాఖల్లో అందుబాటులో ఉంటాయని ఝా తెలిపారు.

# డకెట్ సవాల్‌ను స్వీకరించా అందుకే అలా వీడ్కోలు పలికాను





అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ప్రవర్తనపై దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ ఔట్ చేసిన తర్వాత.. అతడి భుజంపై చేయి వేసి మాట్లాడినందు భారత పేసర్‌పై నిషేధం విధించాలని డకెట్ కోచ్ డిమాండ్ చేస్తున్నాడు. తన ప్రవర్తన వివాదాస్పదం కావడంపై ఆదివారం ఆకాశ్ దీప్ స్పందించాడు. ఓవల్ టెస్టులో డకెట్ సవాల్ విసరడం వల్లనే తాను అలా వీడ్కోలు పల కానని.. అంతే తప్ప అందులో వేరే ఉద్దేశమేది లేదని ఆకాశ్ తెలిపాడు.సిరీస్ ఫలితాన్ని నిర్ణయించిన ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ఓవర్లో డకెట్ బౌండరీలతో చెలరేగాడు. బజ్ బాట్ ఆటతో చెలరేగుతూ స్కోర్ బోర్డును ఉరికిం చాడు. 'నువ్వు నన్ను ఔట్ చేయలేవు' అని అనడంతో ఆకాశ్ అవునా.. 'ఔట్ చేసి తీరుతాను' అనుకున్నాడు. హాఫ్ సెంచరీతో విరుచుకుపడిన అతడిని ఔట్ చేసి ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు భారత పేసర్. 'నాకు డకెట్‌పై మం చి రికార్డు ఉంది. అతడిని పలుమార్లు ఔట్ చేశాను. లెఫ్ట్ హ్యాండర్లను వెనక్కి పంపడం అంటే నాకిష్టం. డకెట్ ఏమీ ప్రత్యేకం కాదు. కానీ, ఆ రోజు మాత్రం అతడు నా లైన్ అండ్ లెంగ్త్‌ను దెబ్బతీశాడు. సహజమైన షాట్లకు బదు ఓలు రివర్స్ స్వీప్, స్వీప్ షాట్లతో నాపై పైచే యి సాధించాడు. అంతేకాదు 'ఈ రోజు నాది. ఔట్ చేయలేవు' అని నాతో అన్నాడు.

# బ్యాంకింగ్ సేవల్లో సమస్యలున్నాయా



ఆర్‌బీఐకి ఫిర్యాదు చేస్తే సరిప్రస్తుతం రోజువారీ జీవితంలో ఆర్థిక లావాదేవీలు నిత్యకృత్యమై పోయాయి. అవి బ్యాంకుల ద్వారా కావచ్చు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు (ఎన్‌బీఎఫ‌సీలు) లేదా డిజిటల్ పేమెంట్స్ కావచ్చు. టెక్నాలజీ పుణ్యమాని వీటి సేవలు ఎంత సులభమయ్యాయో.. అదే సమయంలో సమస్యలూ పెరిగిపోతున్నాయి. ఈ సమస్యలపై సంబంధిత సంస్థలకు ఫిర్యాదు చేసినా సరైన స్పందన ఉండదు. ఉన్నా.. అది మొక్కుబడిగానే ఉంటోంది. అయితే వీటన్నిటికి పరిష్కారం చూపేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. లావాదేవీలు లేదా ఇతరత్రా బ్యాంకింగ్ సమస్యలు ఏమైనా ఉంటే ఖాతాదారులకు తన కంప్లయెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎంఎస్) ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆర్‌బీఐ పరిష్కారం చూపుతోంది. ఆ వివరాలు మీకోసం..ఎప్పుడు ఫిర్యాదు చేయాలి?సేవల్లో లోపాలు ఉంటే ముందు సంబంధిత బ్యాంకు, ఎన్‌బీఎఫసీ లేదా డిజిటల్ పేమెంట్ చానల్ పార్ట్‌నర్ కే ఫిర్యాదు చేయాలి. ఆ ఫిర్యాదును సంబంధిత సంస్థలు నెల రోజుల్లోగా పరిష్కరించాలి. ఈ నెల రోజుల్లో వాటి నుంచి సమాధానం రాకపోయినా, వచ్చినా వారి సమాధానం మీకు సంతృప్తిక రంగా లేకపోయినా నేరుగా ఛిఝట .టఛజీ.చిటజ.జ్టి? పోర్టల్ ద్వారా ఆర్‌బీఐ కి ఫిర్యాదు చేయవచ్చుపరిష్కార ప్రక్రియ మీ ఫిర్యాదు అందిన వెంటనే ఆర్‌బీఐ.. పరిష్కారం కోసం సంబంధిత సంస్థలకు పంపిస్తుంది. సంబంధిత సంస్థలు దీనికి నిర్ణీత గడువులోగా సమాధానం ఇవ్వాలి. సమాధానం రాకుంటే అంబుడ్స్‌మన్ రంగంలోకి దిగుతుంది. ఇందుకు మీ నుంచి మరింత సమాచారం అవసరమైతే అడుగుతుంది. అవసరమనుకుంటే సంబంధిత సంస్థ, ఫిర్యాదు చేసిన ఖాతాదారుడి మ?ధ్య అంబుడ్స్‌మన్ మధ్యవర్తిత్వం వహించి సమస్య పరిష్కరిస్తుంది. సీఎంఎస్ పోర్టల్ ద్వారా అందే ఫిర్యాదుల్లో చాలా వరకు నెల రోజుల్లో పరిష్కారమ వుతాయి. మధ్యవర్తిత్వం విఫలమైతే అంబుడ్స్ మన్ నిర్ణయం తీసుకుం టుంది. ఆ నిర్ణయం మీకు అంగీకారమైతే సంబంధిత సంస్థలు నెల రోజుల్లోగా కచ్చితంగా దాన్ని అమలు చేయాలి.నచ్చకపోతే ?అంబుడ్స్‌మన్ తీర్పు ఫిర్యాదుదారుడికి నచ్చితే సరి. లేకపోతే తీర్పు వెలువడిన నెల రోజుల్లోగా ఆర్‌బీఐకే చెందిన అప్పిల్లేట్ అథారిటీకి అప్పీల్ చేసుకోవచ్చు. ఈ సంస్థ తీర్పు కూడా నచ్చకపోతే ఫిర్యాదుదారుడు కన్స్యూమర్ కోర్టు లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు.అంతా ఉచితంఆర్‌బీఐ సీఎంఎస్ పోర్టల్ సేవలు పూర్తిగా ఉచితం. బ్యాంకులు, ఎన్‌బీఎఫసీలు లేదా పేమెంట్ చానల్స్ ఆఫీసు మెట్లు ఎక్కకుండానే మీ ఫిర్యాదులను ఈ పోర్టల్ ద్వారా ఉచితంగా పరిష్కరించుకోవచ్చు. కాకపోతే అన్ని సాక్ష్యాలు పక్కాగా ఉండాలి.ఏ వివరాలు ఇవ్వాలి ఫిర్యాదులో మీ పేరు, ఫోన్ నంబరు, చిరునామా, సమస్య ఉన్న బ్యాంకు, ఎన్‌బీఎఫసీ వివరాలు, సమస్య వివరాలు ఇవ్వాలి. సమస్య పరిష్కారం కోసం ఆయా సంస్థలతో మీరు జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు, ఫిర్యాదు రిఫరెన్స్ నంబర్లు, స్క్రీన్ షాట్ల వివరాలను కూడా అప్‌లోడ్ చేయాలి. ఈ వివరాల ఆధారంగా మీకు ఒక రిఫరెన్స్ నంబరు జనరేట్ అవుతుంది.

## డకెట్ సవాల్‌ను స్వీకరించా అందుకే అలా వీడ్కోలు పలికాను



అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ప్రవర్తనపై దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ ను ఔట్ చేసిన తర్వాత.. అతడి భుజంపై చేయి వేసి మాట్లాడినందు భారత పేసర్‌పై నిషేధం విధించాలని డకెట్ కోచ్ డిమాండ్ చేస్తున్నాడు. తన ప్రవర్తన వివాదాస్పదం కావడంపై ఆదివారం ఆకాశ్ దీప్ స్పందించాడు. ఓవల్ టెస్టులో డకెట్ సవాల్ విసరడం వల్లనే తాను అలా వీడ్కోలు పల కానని.. అంతే తప్ప అందులో వేరే ఉద్దేశమేది లేదని ఆకాశ్ తెలిపాడు.సిరీస్ ఫలితాన్ని నిర్ణయించిన ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ఓవర్లో డకెట్ బౌండరీలతో చెలరేగాడు. బజ్ బాట్ ఆటతో చెలరేగుతూ స్కోర్ బోర్డును ఉరికిం చాడు. 'నువ్వు నన్ను ఔట్ చేయలేవు' అని అనడంతో ఆకాశ్ అవునా.. 'ఔట్ చేసి తీరుతాను' అనుకున్నాడు. హాఫ్ సెంచరీతో విరుచుకుపడిన అతడిని ఔట్ చేసి ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు భారత పేసర్. 'నాకు డకెట్‌పై మంచి రికార్డు ఉంది. అతడిని పలుమార్లు ఔట్ చేశాను. లెఫ్ట్ హ్యాండర్లను వెనక్కి పంపడం అంటే నాకిష్టం. డకెట్ ఏమీ ప్రత్యేకం కాదు. కానీ, ఆ రోజు మాత్రం అతడు నా లైన్ అండ్ లెంగ్త్‌ను దెబ్బతీశాడు. సహజమైన షాట్లకు బదులు రివర్స్ స్వీప్, స్వీప్ షాట్లతో నాపై పైచేయి సాధించాడు. అంతేకాదు 'ఈ రోజు నాది. నువ్వు నన్ను ఔట్ చేయలేవు'అన్నాడు.

# జియో అదిరిపోయే ఆఫర్ రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్ ఫ్రీ




మీకు ఇష్టమైన షోలు , సినిమాలను నెట్‌ఫ్లిక్స్‌లో అదనపు డబ్బు చెల్లించకుండా చూడాలనుకుంటే, రిలయన్స్ జియో మీకు గొప్ప ఆఫర్‌ను తీసుకొచ్చింది. కొన్ని ప్రత్యేక జియో ప్రీపెయిడ్ ప్లాన్‌లతో, మీరు ఇప్పుడు ఉచిత నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ పొందుతారు. ప్రత్యేక బిల్లు లేదు, ఇబ్బంది లేదు, రీఛార్జ్ చేసి వెంటనే స్ట్రీమింగ్ యాక్సెస్ చేయవచ్చు., మొబైల్ నెట్‌ఫ్లిక్స్ ఒకే ప్లాన్‌లో..సాధారణంగా నెట్‌ఫ్లిక్స్ నెలవారీ ప్లాన్ కొన్ని వందల రూపాయలు ఉంటుంది. కానీ జియో యొక్క ఈ ప్రత్యేక రీఛార్జ్ ప్యాక్‌లలో, మీరు మొబైల్ రీఛార్జ్, నెట్‌ఫ్లిక్స్ రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. దీంతో పాటు జియోటీవీ, జియోక్లౌడ్ సౌకర్యాన్ని లభిస్తుంది. వినోదం, డేటా ఒకే రీఛార్జ్‌లో అయితపోతుంది.రూ. 1,299 ప్లాన్ చెల్లుబాటు: 84 రోజులుఇతర ప్రయోజనాలు: అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 బోనస్: నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్, జియోటీవీ ,జియోక్లౌడ్ యాక్సెస్‌తక్కువ నెట్ ఉపయోగించే వారికి ఈ ప్లాన్ బెటర్.రూ.1,799 ప్లాన్ చెల్లుబాటు: 84 రోజులుఇతర ప్రయోజనాలు: అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 బోనస్: నెట్‌ఫ్లిక్స్ బేసిక్ ప్లాన్, జియోటీవీ, జియోక్లౌడ్ యాక్సెస్మీరు ఎక్కువగా వీడియో స్ట్రీమింగ్, ఆన్‌లైన్ గేమింగ్, వీడియో కాలింగ్ లేదా పెద్ద ఫైల్‌లను డౌన్‌లోడ్ చేస్తుంటే.. ఈ ప్లాన్ మీకు మంచిది.ఆఫర్‌ను ఎలా పొందాలి యాప్, జియో వెబ్‌సైట్ లేదా ఏదైనా యూపీఐ యాప్ నుండియొక్క ఈ ప్రత్యేక రీఛార్జ్ రూ.1,299 లేదా రూ.1,799కి రీఛార్జ్ చేయండి. రీఛార్జ్ యాక్టివేట్ అయిన తర్వాత మీ నెట్‌ఫ్లిక్స్ ఖాతాను లింక్ చేయండి. మీకు ఇష్టమైన కంటెంట్‌ను తక్షణమే ఆస్వాదించ వచ్చు. జియోలోని కొన్ని ఇతర ప్లాన్‌లు జియోహా ట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వంటి సబ్‌స్క్రిప్షన్‌లను కూడా అందిస్తాయి.ఎయిర్‌టెల్ ప్రయోజనా లు.రూ. 181 ప్లాన్: 30 రోజుల చెల్లుబాటు, డేటా, ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లే సబ్‌స్క్రిప్షన్, ఇందులో సోనిలివ్ సహా22 ప్లాట్‌ఫామ్‌లకు ఉచిత యాక్సెస్ ఉంటుంది.రూ. 451 ప్లాన్: 30 రోజుల యూపీఐ యాంచెల్లు బాటు, 50డేటా. జియో హాట్‌స్టార్‌కు సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. దీని ద్వారా మీరు క్రికెట్, బాలీవుడ్, వెబ్ సిరీస్‌లను చూడవచ్చు.

# తొలి టీ20 సఫారీ, ఆసీస్ స్క్వాడ్‌లో ఉన్నది వీళ్లే






ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో తలపడిన దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియా మరోసారి తలపడనున్నాయి. టెస్టు గద పోరులో హోరాహోరీగా ఢీకొన్న ఇరుజట్లు ఈసారి పొట్టి సిరీస్‌కు సిద్ధమవుతున్నాయి. మిచెల్ మార్ష్ సారథ్యంలోని ఆసీస్, ఎడెన్ మర్క్రమ్ నేతృత్వంలోని ప్రొటిస్ టీమ్ మధ్య ఆగస్టు 10 ఆదివారం తొలి మ్యాచ్‌తో మూడు టీ20ల సిరీస్ షురూ కానుంది.వారం రోజుల ఈ సిరీస్‌కు డార్విన్స్ మర్రార స్టేడియం వేదిక కానుంది. దాదాపు 17 సంవత్సరాల తర్వాత ఆస్ట్రేలియాలోని ఈ ఉత్తర భాగంలో క్రికెట్ మ్యాచ్‌లు జరుగబోతున్నాయి. రికార్డుల విషయానికొస్తే.. ఇప్పటివరకూ ఇరుజట్లు 25 టీ20లు ఆడాయి. వీటిలో కంగారూ జట్టు 25 విజయాలతో ఆధిపత్యం చెలాయించగా సఫారీ జట్టు మాత్రం 8 మ్యాచుల్లో గెలిచిందంతే. క్రికెట్ అభిమానులు స్టార్ స్పోర్ట్స్ ఛానెల్లో, జియో హాట్‌స్టార్ యాప్‌లో మ్యాచ్‌లను లైవ్‌గా చూడొచ్చు.

## పుష్ప స్టైల్‌లో నడిరోడ్డుపై రచ్చ చేసిన కుర్రాళ్లు.

సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్, రష్మిక ప్రధాన పాత్రలలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం పుష్ప. ఈ సినిమా సృష్టించిన సెన్సేషన్ అంతా ఇంతా కాదు. ఈ సినిమాలో బన్నీ నటనకి ఏకంగా నేషనల్ అవార్డ్ కూడా దక్కింది. ఇక పుష్ప చిత్రం మంచి విజయం సాధించడంతో ఈ మూవీకి సీక్వెల్‌గా పుష్ప2 తీసాడు సుకుమార్. ఈ మూవీ భారీ విజయం సాధించింది. పుష్ప 2: ది రూల్ గత ఏడాది డిసెంబర్ 5న విడుదలై బాక్సాఫీస్‌ని షేక్ చేసింది. ఈ సినిమా తెలుగుతో పాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదలై మంచి అప్లాజ్ అందుకుంది. పుష్ప చిత్రం విడుదలై చాలా రోజులే అవుతున్నా ఆ ఫీవర్ తగ్గడం లేదు. ఎక్కడో ఒక చోట మనకు పుష్ప హంగామా కనిపిస్తూనే ఉంటుంది. తాజాగా బీహార్‌లో కొందరు కుర్రాళ్లు అల్లు అర్జున్ తరహాలో తగ్గేదే లే అంటూ రోడ్లపైన తెగ హంగామా చేశారు. మ్యూజిక్ పెట్టుకొని అందరు కూడా పుష్ప స్టైల్‌లో రచ్చ చేస్తుంటే చుట్టు పక్కల వారు వారిని అదే విధంగా చూస్తూ ఉండిపోయారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇక ఈ వీడియోపై బన్నీ అభిమానులు అయితే క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అల్లు అర్జున్ క్రేజ్ అంటే ఇలానే ఉంటది మరీ అని అంటున్నారు.పుష్ప 2 కథలో



పుష్పరాజ్– భన్వర్ సింగ్ షెఖావత్ (ఫహాద్ ఫాజిల్) మధ్య సీన్స్ ఉత్కంఠని పెంచాయి. భారీ యాక్షన్ పుష్ప స్టైల్‌లో రచ్చ సన్నివేశాలు, చక్కటి డైలాగ్స్, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా ఫ్లవర్ కాదు..' అనే డైలాగ్ ఒకటి, తగ్గేదే లే అనే డైలాగ్ మాత్రం ఇప్పటికీ చాలా మంది నోళ్లలో నానుతూ ఉంది. ఇక బన్నీ ఇప్పుడు అట్లీ దర్శకత్వంలో భారీ బడ్జెట్ చిత్రం చేస్తు న్నాడు. ఈ చిత్రం కూడా బన్నీ స్థాయిని మరి ంత పెంచనుందని అంటున్నారు. ఇప్పటికే అన్నీ ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తైనట్టు తెలుస్తుండగా, త్వరలోనే షూటింగ్ మొదలు పెట్టనున్నారు.

## బాలకృష్ణతో సినిమాపై స్పందించిన శ్రీనువైట్ల.

టాలీవుడ్ ఒకప్పటి స్టార్ దర్శకుడు శ్రీనువైట్ల ప్రస్తుతం హిట్లు లేక సతమవుతున్న విషయం తెలిసిందే. ఇటీవల 'విశ్వం' (గోపీచంద్)తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అతడు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాడు. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ఉన్నాడు. అయితే చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్‌లతో సినిమాలు చేసిన శ్రీనువైట్ల బాలకృష్ణతో సినిమాను తెరకెక్కించలేదన్న విషయం తెలిసిందే. తాజాగా బాలయ్యతో సినిమా ఉంటుందా లేదా అనే విషయంపై మీడియా అతడిని అడుగగా.. శ్రీనువైట్ల మాట్లాడుతూ.. బాలకృష్ణ అంటే తనకు చాలా ఇష్టమని అతడు నటించిన 'ప్రాణానికి ప్రాణం' సినిమాతోనే తన కెరీర్ మొదలయ్యింది తెలిపాడు. అయితే బాలయ్యతో సినిమా చేయాల్సి ఉన్నా అనుకోని కారణాల వలన అది ముందుకు పోలేదని.. ఫ్యూచర్‌లో అయిన బాలకృష్ణతో తప్పకుండా సినిమా చేస్తానని తెలిపాడు శ్రీనువైట్ల.



## ఆంధ్రా కింగ్ తాలుకా సినిమా ఏమైంది రామ్ ఇచ్చిన క్లారిటీ ఇదే

టాలీవుడ్‌లో యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరోగా పేరు సంపాదించుకున్న రామ్ పోతినేనికి అందం, అభినయం, మాస్ క్రేజ్ అన్నీ ఉన్నాయి. కానీ కథల ఎంపిక విషయంలో జరుగుతున్న పొరపాట్లు అతన్ని స్టార్ హీరోల జాబితాలోకి తీసుకెళ్లడంలో అడ్డుపడుత ున్నాయి. టైర్-2 హీరోలలో టాప్ ప్లేస్ దక్కించుకునే అన్ని అర్హతలూ ఉన్నా, ఇప్పటికీ రామ్ ఆశించిన స్థాయికి చేరుకోలేకపోతున్నారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ తర్వాత రామ్ కు ఒక హిట్టు పడలేదు. ఆ సినిమా విజయం చూసి మాస్ బాట పట్టిన రామ్, అదే ట్రాక్‌లో వరు సగా ఫ్లాపులు చవిచూశారు. ఈ పరాజయాల వల్ల ఇప్పుడు మళ్లీ తన పాత స్టైల్‌కి, లవ్ స్టోరీల వైపు మళ్లారు.ప్రస్తుతం 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమాతో గుర్తింపు పొందిన దర్శకుడు మహేష్ బాబు పచ్చిగోల దర్శకత ్వంలో ఓ రొమాంటిక్ ఎంటర్టైనర్‌లో నటిస్తున్నారు రామ్. ఈ సినిమా పేరు ఆంధ్రా కింగ్ తాలూకా. హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తుండగా, ప్రముఖ నటుడు ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా షూటింగ్ తుది దశలో ఉన్నా, మేకర్స్ నుంచి ఇప్పటివరకు రిలీజ్ డేట్ గురించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో రామ్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో



అప్డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు.ఇటీవల అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'పరదా' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా హాజరైన రామ్, అక్కడ అభిమానుల సందడి మధ్య స్టేజ్ మీద మాట్లాడారు. ఈలలు, అరుపులు పెడుతూ ఫ్యాన్స్ హడావిడి చేయడంతో, "ఇది మన సినిమా ఈవెంట్ కాదు, మన సినిమా ఈవెంట్‌లో మాట్లాడుకుం దాం" అంటూ వారిని సున్నితంగా కూల్ చేశారు. అయితే ఆ ఈవెంట్‌లో యాంకర్ నుంచి వచ్చిన ప్రశ్న.."ఆంధ్రా కింగ్ తాలూకా అప్డేట్ ఎప్పుడొస్తుంది?" అన్నదానికి, రామ్ సీరియస్‌గా స్పందిస్తూ, "పరదా సినిమా విడు దలకి ముందే (ఆగస్టు 22కి ముందు) మా సినిమా నుంచి అప్డేట్ ఇస్తాం" అని ప్రకటిం చారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయ్యారు.

## మహేష్ కన్నా ముందే పవన్ మెడలో త్రిశూలం లాకెట్

సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ పుట్టిన రోజు సందర్భంగా అభిమానులకు ప్రత్యేక గిఫ్ట్ అందించారు దర్శకుడు రాజమౌళి. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న రాజమౌళి మహేష్ బాబు కాంబినేషన్ ప్రాజెక్ట్ 29 కి సంబంధించి ఆసక్తికర అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈ స్పెషల్ డేకి గిఫ్ట్‌గా ఓ పోస్టర్‌ను విడుదల చేస్తూ, నవంబర్‌లో సినిమా గ్లింప్స్ రానుందని అధికారికంగా ప్రకటించారు. అయితే రిలీజ్ చేసిన పోస్టర్‌లో మహేష్ ఫేస్ కనిపించకపోయినా, ఆయన మెడలో ఉన్న లాకెట్ అందరి దృష్టిని ఆకర్షించింది.ఆ లాకెట్‌లో మూడు నామాలు, త్రిశూలం, ఢమరుకం, నంది, రుద్రాక్షలు వరుసగా అమర్చబడి ఉన్నాయి. అయితే ఇది సాధారణ లాకెట్ కాదు, దీని డిజైన్‌లో హిందూ మైథలాజీలో శివుడికి సంబంధించిన ప్రతీకలు ఉండటంతో కథలో శివతత్వానికి సంబంధించిన అంశాలు ఉండే అవకాశంపై ఊహాగానాలు పెరిగిపోయాయి. ఈ లాకెట్ చూసిన పలువురు సినీ విశ్లేషకులు, అభిమానులు.. "బాహుబలి తరహాలోనే ఈ సినిమాలో కూడా శివుడహిందూ మైథలాజీలో బ్యాక్‌డ్రాప్‌లో సన్నివేశాలు ఉంటాయా?" అంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. మరోవైపు ఈ చిత్ర కథ లాకెట్ చుట్టూ కథ





తిరుగుతుందా, లేకుంటే అందరి దృష్టి మరల్చడానికి ఇలాంటి సర్‌ప్రైజ్ ఇచ్చారా అని ముచ్చటించుకుంటున్నారు.ఇక ఇదిలా ఉంటే పవన్ కళ్యాణ్ 'అత్తారింటికి దారేది', 'బ్రో' చిత్రాల్లో ఇలాంటి లాకెట్ ధరించాడు. ఈ లాకెట్లు అప్పట్లో ఎంత వైరల్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు మహేష్ బాబు మెడలో కనిపించిన లాకెట్ కూడా అంతే వైరల్ అవుతోంది. ఈ లాకెట్ కూడా మార్కెట్‌లోకి వస్తే, భారీగా సేల్స్ జరగడం ఖాయం అంటున్నారు. మొత్తానికి రాజమౌళి అందరి దృష్టి ఆ లాకెట్‌పై పడేలా చేసి మూవీపై మరింత ఆసక్తి పెంచాడు. ఇక మహేష్ బాబు %-% రాజమౌళి కాంబినేషన్‌కు ఇది తొలి సినిమా కాగా, అంతర్జాతీయ స్థాయిలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ యాక్షన్ అడ్వెంచర్ డ్రామా గా రూపొందుతుందని సమాచారం. నవంబర్‌లో గ్లింప్స్ వస్తుండటంతో, ఆ రోజు అభిమానులు మినీ పండుగ జరుపుకోనున్నారు.

## విజయ్ దేవరకొండతో హరీశ్ శంకర్ మూవీ కెరీర్ నాశనం చేసుకోవద్దంటూ ఫ్యాన్స్ విజ్ఞప్తి



కింగ్‌డమ్ సినిమాతో ఇటీవలే హిట్‌ని అందుకున్న యంగ్ హీరో విజయ్ దేవరకొండ త్వరలో దర్శకుడు హరీశ్ శంకర్‌తో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతోందంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈ విషయంపై విజయ్ దేవరకొండ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన హీరో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాలని, విజయ్ తన కెరీర్‌ను నాశనం చేసుకోవద్దంటూ విజ్ఞప్తి చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దర్శకుడు హరీశ్ శంకర్‌కి గబ్బర్ సింగ్ తర్వాత చెప్పుకోదగిన స్థాయిలో పెద్ద హిట్ రాలేదన్న విషయం తెలిసిందే. సాయి ధరమ్ తేజ్‌తో సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా విజయం అందుకున్న కూడా హరీశ్‌కి పెద్దగా పేరు రాలేదు. ఇక రీసెంట్‌గా అతడి దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమా అయితే రవితేజ కెరీర్‌తో పాటు టాలీవుడ్ టాప్ టెన్ డిజాస్టర్‌లలో ఒకటిగా నిలిచింది. దీంతో హరీశ్ శంకర్ ఎవరితో సినిమా అనౌన్స్ చేస్తున్నాడు అంటే చాలు ఆ సినిమా డిజాస్టర్ అవుతుంది అనే టాక్ ముందే వస్తుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్న ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రం కూడా సనాతన ధర్మం అనే కాన్సెప్ట్‌తో రాబోతుండడంతో ఈ చిత్రం కూడా పవన్ కెరీర్‌లో మరో అట్టర్ ఫ్లాప్‌ని నమోదు చేస్తుందని నెటిజన్లు తెలుపుతున్నారు. ఇదిలావుంటే హరీశ్ శంకర్ త్వరలోనే విజయ్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నాడు అనే వార్తలు వస్తుండటంతో రౌడీ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. విజయ్ తన కెరీర్‌ని తనే నాశనం చేసుకున్న ఇంత బాధపడం కానీ ఇలా చేయకండి అంటూ కామెంట్లు పెడుతున్నారు.ప్రస్తుతం హరీశ్ శంకర్ పవన్ కళ్యాణ్ హీరోగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత విజయ్ దేవరకొండతో సినిమా ఉండవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నట్లు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

## ఉస్తాద్ భగత్ సింగ్ ప్రమోషన్స్ షురూ అయ్యేది అప్పుడేనట

పవన్ కల్యాణ్ఇటీవలే హరిహరవీరమల్లు పార్టు 1 సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలపై తన ఫోకస్ అంతా పెట్టాడు. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్‌పై దండయాత్ర చేయడం పక్కా అని ధీమాగా ఎదురుచూస్తున్నారు అభిమానులు, ఫాలోవర్లు. వీటిలో సుజిత్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.పవన్ కల్యాణ్ హరీష్ శంకందర్శకత్వంలో టైటిల్ రోల్ పోషిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ల. లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఉస్తాద్ భగత్ సింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌కు సంబంధించి మేకర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారట. ఓజీ విడుదల అయ్యే వరకు ఉస్తాద్ భగత్ సింగ్ ప్రమోషన్స్‌ను మొదలు పెట్టొద్దని ఫిక్స్ అయ్యారని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది.తాజా టాక్ ప్రకారం ఓజీ విడుదలయ్యాకే ఉస్తాద్ భగత్ సింగ్ ప్రమోషన్స్ షురూ కానున్నాయి. అంతేకాదు ఉస్తాద్ భగత్



సింగ్ ఫస్ట్ సింగిల్‌ను అక్టోబర్ తొలి లేదా రెండో వారంలోలాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ లెక్కన ఓజీ ఒక్కసారి థియేటర్లలోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఆ మేనియా నుంచి అభిమానులు బయట పడ్డాక ఉస్తాద్ భగత్ సింగ్ సందడి మొదలు కానుందన్నమాట. భగత్ సింగ్ ప్రమోషన్స్‌ను ఏదైమైనా పవన్ కల్యాణ్ టీం అభిమానులకు గ్యాప్ లేకుండా వినోదాన్ని అందించాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా వార్తలు చెప్పకనే చెబుతున్నాయి.భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్‌లో తనదైన మ్యానరిజంతో సాగుతున్న పవన్ కల్యాణ్ డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతు న్నాయి. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## చర్చలు ఫలించకపోతే షూటింగ్‌లు పూర్తిగా నిలిపివేస్తాం: ఫిల్మ్ ఫెడరేషన్





తెలుగు చలనచిత్ర పరిశ్రమలో వేతనాల పెంపు వివాదంపై తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, నిర్మాతల మధ్య చర్చలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఆదివారం జరగబోయే చర్చలు కూడా ఫలించకపోతే, ప్రస్తుతం నుంచి జరిగే అన్ని రకాల షూటింగ్‌లను పూర్తిగా నిలిపివేస్తామని ఫెడరేషన్ ప్రకటించింది. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న సినిమాలకు రెండు మూడు రోజులు షూటింగ్‌లకు సమయం మిస్తామని. మూడు సంవత్సరాలుగా వేతనాలను సవరించలేదని, ఈ కారణంగా తమ కార్మికులు జీవన వ్యయానికి ఇబ్బందులు పడుతున్నారని ఫెడరేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, తమ వేతనాల్లో 30% పెంపును కోరుతున్నారు. అయితే, నిర్మాతలు ఈ ప్రతిపాదనను అంగీకరించడానికి సుముఖత చూపడం లేదని ఫెడరేషన్ ఆరోపించింది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656